విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

మంగళవారం 28 జనవరి 2025 8 పేజీలు

మాట నిలబెట్టుకోవాలి

జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-పొన్నూరు : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా పేదలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర పిలుపులో భాగంగా పొన్నూరు నియోజకవర్గం ములుకుదురు గ్రామ సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ములుకుదురు గ్రామ సచివాలయ అధికారులకు అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమానికి పొన్నూరు నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి షేక్ గౌస్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామని చేసిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలన్నారు. గృహ నిర్మాణ ధరలు పెరిగిన రీత్యా ములుకుదురు గ్రామంలోని నిరుపేదలకు మూడు సెంట్లు స్థలం కేటాయించి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పొన్నూరు నియోజకవర్గ సీపీఐ ఆధ్వర్యంలో వందలాది మందితో ఇల్లు లేని నిరుపేదలందరిని సమీకరించి స్థానిక ములుకుదురు గ్రామ సచివాలయం వద్ద ఆందోళన చేపట్టి అధికారులకు ఆర్జీలు దాఖలు చేయడం జరిగింది. గతంలో ఇచ్చిన అర్జీలతో పాటు, కొత్తగా అర్హులైన వారందరిని సమీకరించి పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు స్థలం ఇచ్చి రూ.5 లక్షలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని మిగతా 2 లో ...

సంఘటితమైతేనే

మహిళా హక్కుల సాధన

మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెనుమత్స దుర్గాభవాని

విశాలాంధ్ర-మచిలీపట్నం : నేటి సమాజంలో మహిళలపై అఘాయిత్యాలు ఎక్కువయ్యాయని వాటిని ప్రతిఘటించేందుకు మహిళలందరూ సమైఖ్యంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెనుమత్స దుర్గాభవాని అన్నారు. సోమవారం స్థానిక మోదుమూడి శ్రీహరిరావు భవనంలో మహిళా సమాఖ్య మచిలీపట్నం శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షురాలు లంకెనాగ పనింద్ర మిగతా 2 లో ...

ప్రణాళికతో

వంతెనల నిర్మాణం

కేంద్ర మంత్రి పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: మొదటి ఏడాదిలోపు వంతెనల మంజూరు, రెండున్నర ఏళ్లలో నిర్మాణాల ఎగ్జిక్యూషన్, మూడున్నర ఏళ్ల లోపు నిర్మాణాలు పూర్తి చేసేలా పక్కా ప్రణాళికతో పని చేస్తున్నాం అని గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. పెదపలకలూరు ఎల్సీ నెంబర్-6 కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సందర్భంగా ఢిల్లీలోని ఆయన తన కార్యాలయంలో విలేకరులతో సోమవారం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు నగరాభివృద్ధికి ఒక స్పష్టమైన ప్రణాళికలు రచించామన్నారు. గుంటూరు జిల్లా వాసుల మూడు దశాబ్దాల కలగా ఉన్న శంకర్ విలాస్ ఆర్వోబి నిర్మాణంతో పాటు ఔటర్ రింగ్ రోడ్ ఆర్ఓబి నిర్మాణానికి సైతం కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించుకోగలిగామని తెలిపారు. ఇదే క్రమంలో మిగతా 2 లో ...

కేబినేట్ తీర్మానం అమలు చేయాలి

- పట్టణాలలో 2 సెంట్లు, గ్రామాలలో 3 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి
- టిడ్కో ఇళ్లు కేటాయించాలి
- 27 నుండి 9వ తేదీ వరకు అర్జీదారులతో వినతి పత్రాలు
- ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర- విజయవాడ(చిట్టినగర్): పట్టణాలలో 2 సెంట్లు, గ్రామాలలో 3 సెంట్లు ఇళ్ల స్థలాలు పేదలకు ఇవ్వాలని క్యాబినెట్‌లో చేసిన తీర్మానం వెంటనే అమలు చేయాలని, టిడ్కో గృహాల లబ్ధిదారులకు కేటాయించాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డోనేపూడి శంకర్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం దాసరి భవన్ వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గంలో జనవరి 17న చేసిన తీర్మానం ప్రకారం పట్టణాలలో 2 సెంట్లు, గ్రామాలలో 3 సెంట్లు ఇళ్ల స్థలాల మంజూరు కోసం చేసిన క్యాబినెట్ తీర్మానాన్ని వెంటనే అమలు చేయాలని, పేదవాడి సొంత ఇంటి కల సహకారం చేయడానికి కట్టిన టిడ్కో గృహాలు తక్షణమే మౌలిక సదుపాయాలన్నీ కల్పించి లబ్ధిదారులకు ఇవ్వాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం మిగతా 2 లో ...

సీపీఐ సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శి యిర్మియా ఆకస్మిక మృతి మెయిన్‌లో...

తల్లిదండ్రులను చూడకపోవడం దారుణం : ముప్పాళ్ల 3

నేడు రావుల శివారెడ్డి విగ్రహావిష్కరణ : జంగాల అజయ్‌కుమార్ 2

తపస్వి ఆహ్వాన నాటకోత్సవాలు ప్రారంభం 5

ఫిర్యాదులు పరిష్కరించాలి

కలెక్టర్ అరుణ్‌బాబు

విశాలాంధ్ర-నరసరావుపేట : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చే ప్రతీ ఫిర్యాదు పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి 32 వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన 32 మంది అర్జీదారులు తమ వినతులను జిల్లా కలెక్టర్, ఇతర అధికారులకు మిగతా 2 లో ...

అర్జీల పరిష్కారంలో

జిల్లాను నెం-1గా నిలపాలి

కలెక్టర్ డాక్టర్ జీ.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : పీజీఆర్ఎస్‌కు వచ్చే అర్జీల పరిష్కార నాణ్యతలో జిల్లాను నెం-1గా నిలిపేందుకు అధికారులు నిబద్ధతతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.లక్ష్మీశ ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల వేదిక నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్జీదారులు విశ్వాసం చూరగొనేలా దరఖాస్తును పరిష్కరించేందుకు మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

మాట నిలబెట్టుకోవాలి

కోరుతూ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అధికారులకు అర్జీలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అయినా ప్రభుత్వం, అధికారులు స్పందించకపోతే రాబోయే రోజుల్లో అర్హులైన పేదలందరిని సమీకరించి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్దఎత్తున అర్జీదారులతో ఆందోళన నిర్వహించి, కలెక్టర్‌కు అర్జీలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ బుజ్జి మాట్లాడుతూ పొన్నూరు నియోజకవర్గ పరిధిలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇంటి స్థలాలు కేటాయించి ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇచ్చేంతవరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటూరి వెంకటేశ్వరరావు, రామిశెట్టి శ్రీనివాసరావు, త్రివేణి, వెంకటేశ్వరమ్మ, నాగమ్మ, కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంఘటితమైతేనే మహిళా హక్కుల సాధన

అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెరిగిన అధిక ధరల వల్ల ఇంట్లో ఉండే మహిళలు ఆర్థికంగా అనేక ఇబ్బంది గురవుతున్నారని, అలాగే రాష్ట్రంలో మద్యం అమ్మకాలు జోరుగా ఉండటం వల్ల, దానికి తోడు ఎక్కడ పడితే అక్కడ బెల్ట్ షాపులు నిర్వహించడంతో పురుషులు మద్యానికి బానిసై ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆమె వాపోయింది. ఈ రోజుల్లో గంజాయి విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయని వాటిని నిలువరించేందుకు మహిళలు పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని ఆమె పిలుపునిచ్చారు. విద్యుత్ చార్జీలు పెరిగి కుటుంబాల ఆర్థిక ఇబ్బంది పెరిగిపోయాయని వాటిపై మహిళలు పోరాటాలు చేయడం వల్ల కొంతకాలం విద్యుత్తు బకాయిలు ఈ ప్రభుత్వం వసూలు చేయలేదని ఆమె అన్నారు. కమ్యూనిస్టులు మహిళా సంఘాలు పెద్ద ఎత్తున పోరాటాలు చేయడం వల్ల ఇప్పుడు మనం అన్ని రంగాల్లో ముందున్నామని, కానీ అక్కడక్కడ మహిళలపై అనేక ఆగాయిత్యాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టాల్సిన ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండడాన్ని ఆమె తీవ్రంగా విమర్శించారు.
మహిళా సమాఖ్య నాయకురాలు దేవభక్తుల నిర్మల మాట్లాడుతూ ప్రజా యువజన సంఘాలు బలంగా ఉండాలని, ఏ ప్రభుత్వమైనా ఉచితాలు ఇచ్చి ప్రజలను సోమరిపోతులుగా చేయకుండా విద్య వైద్యం ఉచితంగా అందించాలని ఆమె అన్నారు. ఉద్యమాలు చేస్తేనే మన మహిళా హక్కులు సాధించుకోగలమని ఆమె తెలిపారు. సీపీఐ రాష్ట్ర కంట్రోలర్ కమిటీ సభ్యులు మోదుమూడి రామారావు మాట్లాడుతూ నేడు భార్యాభర్తల మధ్య విభేదాలు ఎక్కువగా తలెత్తుతున్నాయని దానివల్ల ముఖ్యంగా మహిళలు నష్టపోతున్నారని వారికి అండగా సమైక్యాలు సంఘాలు ఉండాలని ఆయన అన్నారు. టీవీ సీరియల్స్ ప్రభావం నేటి యువతలో ఎక్కువైపోయి మహిళల్లో నడవడికలు పూర్తిగా మారిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి ఓడుగు రత్నకుమారి, నాయకురాలు మోదుమూడి అరుణ కుమారి, ఓడుగు లక్ష్మీ దుర్గ, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఓడుగు చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికతో వంతెనల నిర్మాణం

గుంటూరు నల్లపాడు సెక్షన్ లోని పెదపలకలూరు (పుల్లడిగుంట-పేరేచర్ల రోడ్డు) ఎల్సీనెం. 6ను రైల్వే శాఖ ద్వారా మంజూరు చేయించుకున్నామని, ఈ నిర్మాణానికి గాను రూ 41 కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని వివరించారు. ఇప్పటిదాకా మంజూరైన ఈ మూడు ప్రాజెక్టుల నిర్మాణాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి ఒత్తిడి ఉండదని, పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధులతోనే నిర్మాణాలు జరుగుతాయని చెప్పారు.

ఫిర్యాదులు పరిష్కరించాలి

అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో నలుమూల ప్రాంతాల నుంచి అర్జీదారులు ఇక్కడకి వస్తుంటారని, అటువంటి వారి సమస్యలను సావధానంగా విని, సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, ఆ పరిష్కారంతో అర్జీదారు సంతృప్తి చెందాలని సూచించారు. ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పరిష్కారం చూపాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్, రెవెన్యూ డివిజనల్ అధికారి మధులత, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంలో జిల్లాను నెం-1గా నిలపాలి

అధికారులు కృషి చేయాలన్నారు. గడువులోగా అర్జీని పరిష్కరించటంతో పాటు నాణ్యంగా డ్యాష్ బోర్డులోని స్థితిగతును పరిశీలించాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంత అధికారులు స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర లక్ష్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల ఉత్పాతకత పెంచేందుకు ఎంపీడీవోలు కృషి చేయాలని, వారం రోజుల్లోగా అన్ని కేంద్రాలను తనిఖీచేసి ఆయా కేంద్రాల్లో వర్మీ కంపోస్టు తయారీ సమర్థవంతంగా జరిగేలా చూడాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగ నిషేధం, తడిపొడి చెత్తను వేరు చేయటం, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై భాగస్వామ్య పక్షాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు.

నేడు రావుల శివారెడ్డి విగ్రహావిష్కరణ

జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-మంగళగిరి : రెండు దశాబ్దాల పాటు మంగళగిరి నియోజకవర్గంలో పేద ప్రజలు, రైతులు చేనేత కార్మికులు దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన కమ్యూనిస్టు యోధుడు రావుల శివారెడ్డి అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ అన్నారు. నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించడంలో ముందుండి పోరాడేవాడని ఆయన అన్నారు. నిరుపేదలకు అండగా నిలుస్తూ వారి సమస్యలను పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశారని జంగాల కొనియాడారు. గ్రామ సమస్యలే కాకుండా నియోజకవర్గంలో సమస్యలను ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కార దిశగా కృషి చేశారని ఆయన అన్నారు. మంగళగిరిలో వేములపల్లి శ్రీకృష్ణ గెలుపులో తను చేసిన కృషి మరువలేనిదని ఆయన తెలిపారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆయన రైతుల పట్ల అవగాహన కలిగి రైతు సమస్యలను పరిష్కరించడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని జంగాల తెలిపారు. డొంక రోడ్ల నిర్మాణం, రేవేంద్రపాడు నుంచి ఉన్న మురుగు కాలువ పై వంతెనను నిర్మింప చేసి సమస్యను ఏకకాలంలో పరిష్కరించారని అన్నారు. రెండు దశాబ్దాల పాటు నియోజకవర్గ కార్యదర్శిగా రైతు నాయకుడిగా ఎనలేని సేవలు అందించారని జంగాల కొనియాడారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు మంగళగిరి పట్టణంలోని వేములపల్లి సీపీఐ కార్యాలయం శ్రీకృష్ణ భవన్ వద్ద జరిగే అమరజీవి కామ్రేడ్ రావుల శివారెడ్డి కాంస్య విగ్రహావిష్కరణను జయప్రదం చేయాలని సోమవారం ఒక ప్రకటనలో జంగాల పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాలు, వామపక్ష నాయకులకు పిలుపునిచ్చారు.

కేబినెట్ తీర్మానం అమలు చేయాలి

ఇళ్ళ నిర్మాణాలకోసం ప్రకటించిన రూ. లక్ష ఎనభై వేలు ఆర్థిక సహాయం సరిపోదని, ప్రస్తుతం పెరిగిన సామాగ్రి ధరల భారం రీత్యా రూ. ఐదు లక్షలకు పెంచి మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈనెల 27 నుండి 9వ తేదీ వరకు ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల రెవెన్యూ, ఆర్ డీవో కార్యాలయాల ముందు ఇళ్ల లబ్ధిదారులందరితో వినతి పత్రాలు సమర్పణ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తయి సంవత్సరాలు గడిచినా లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో చెత్తాచెదారంతో, క్రిమి, కీటకాలతో, చెదలు పట్టి పాడైపోతున్నాయని, తాత్సారం జరిగితే ప్రభుత్వానికి, లబ్ధిదారులకు, నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు. గృహ నిర్మాణ సంస్థ ఛైర్మన్ పర్యటనలకే పరిమితం కాకుండా, బకాయిలు ఉన్న కాంట్రాక్టర్లకు చెల్లింపులు, లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో 28వ తేదీన తిరువూరు ఆర్ డీఓ వద్ద అర్జీదారులతో వినతి పత్రాల సమర్పణ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పాల్గొంటారని, 7వ తేదీన జగ్గయ్యపేట, నందిగామ, విజయవాడ నగరాలలో అర్జీదారులతో వినతి పత్రాలు సమర్పణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని, పార్టీ శ్రేణులంతా ఇళ్ళ లబ్ధిదారులతో తోడుండాలని, పట్టణాలలో 2సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు ఇండ్ల స్థలాల రాష్ట్ర క్యాబినెట్ అమలు చేయాలని, టిడ్కో గృహాలను లబ్ధిదారులకు కేటాయించాలని, ఇళ్ల నిర్మాణానికి రూ.ఐదు లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రాలు రాయించి, ప్రభుత్వ కార్యాలయాలలో ఇచ్చేందుకు సహకరించాలని, పైకార్యక్రమాలను జయప్రదం చేయాలని శంకర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుట్టి రాయప్ప, పరుచూరి రాజేంద్ర బాబు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-దాచేపల్లి: జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గామాలపాడు సాగర్ సిమెంట్స్ కర్మాగారం ఉద్యోగులు, కార్మికులు సోమవారం దాచేపల్లి, నారాయణపురం ప్రధాన కూడళ్లలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలు పాటించాలని, మితిమీరిన వేగంతో ప్రయాణం చేయకూడదని, ట్రాఫిక్ నియమాలు ఖచ్చితంగా పాటించాలని, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ విధిగా ఉండాలని, హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ హెడ్ సుబ్బారావు, సేఫ్టీ మేనేజర్ సంజయ్ కుమార్ సింగ్, వేణు, రామకృష్ణ, హెచ్ ఓ డీలు నరేందర్ రెడ్డి, శంకర్ నారాయణరెడ్డి, గణేష్, నాగభూషణం, నర్సింహులు, వీరప్రకాష్, శ్రీకాంత్, లక్ష్మీ రెడ్డి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరిగడ్డి లారీకి తగిలిన విద్యుత్ తీగలు

విశాలాంధ్ర-రెంటచింతల: వరిగడ్డి లోడుతో వస్తున్న మినీ లారీకి విద్యుత్ తీగలు తగిలి నిప్పంటుకుని మంటలు రేగగా, దీన్ని గమనించిన స్థానికులు లారీ డ్రైవర్ ను అప్రమత్తం చేసి, అగ్నిమాపక సిబ్బందికి సకాలంలో సమాచారం ఇవ్వడంతో తృటిలో ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళ్తే.. కండ్లకుంట గ్రామానికి చెందిన రైతు ఇంజమూరి రాజు వరిగడ్డి కొనుగోలు చేసి రెంటాల వైపు నుంచి మినీ లారీలో తరలిస్తుండగా స్థానిక బ్రహ్మయ్య బావి సెంటర్ కు చేరుకోగానే అక్కడ ఉన్న విద్యుత్ తీగలు వరిగడ్డి కట్టలకు తగిలి మంటలు చెలరేగాయి. ఆ మార్గంలో వెళుతున్న వాహనదారులు, స్థానికులు లారీ డ్రైవర్‌ను అప్రమత్తంతో నీళ్లు చల్లి మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. పాక్షికంగా దెబ్బతినగా,వరిగడ్డి కట్టలు పూర్తిగా దగ్ధం కావడంతో రూ. 50 వేల నష్టం వాటిల్లిందని బాధితులు రాజు వాపోయాడు. అగ్నిమాపక శాఖాధికారి కె సునీల్ సిబ్బందితో వచ్చి మంటలను ఆర్పివేశారు.

బీసీల అభివృద్ధికి కృషి : రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: బీసీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్తశుద్ధితో పని చేస్తున్నారని కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు అన్నారు. గుంటూరులోని శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో బీసీ మంత్రులకు అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. మాజీ సీఎం నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించటం ద్వారానే పంచాయితీ కార్యాలయం మెట్లు కూడా ఎక్కని బీసీలు ఏకంగా పార్లమెంటులో అడుగు పెట్టే స్థాయికి ఎదిగారని అన్నారు. వెనుకబడిన తరగతుల వారంతా ఐక్యంగా ఉంటేనే అనుకున్న లక్ష్యాలు సాధ్యమవుతాయని రామ్మోహన్ నాయుడు చెప్పారు. మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు తెచ్చేందుకు సీఎం కృషి చేస్తున్నారన్నారు. మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ బీసీలకు ఉద్యోగ, ఉపాధి, సామాజిక, రాజకీయాలలో సమాన అవకాశాలు కల్పించేలా పూర్తి సహకారం అందిస్తామన్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు తెచ్చే దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. మంత్రి సవిత మాట్లాడుతూ బీసీల రాజకీయ, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, ఎమ్మెల్యేలు గల్లా మాధవి, మహ్మద్ నసీర్ అహ్మద్, బుర్ర సీతారామాంజనేయులు, తెనాలి శ్రావణ కుమార్, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల సత్యనారాయణ మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి అవసరమైన పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. బీసీ సాధికారిక కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో బీసీ ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీబీసీ చైర్మన్ దేగల ప్రభాకర్, మాజీ డిప్యూటీ మేయరు తాడిశెట్టి మురళీమోహన్ కార్యక్రమ నిర్వహణ కమిటీ కన్వీనర్ బండపల్లి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

31న బాల మహోత్సవ్‌ను జయప్రదం చేయండి: లావు శ్రీకృష్ణదేవరాయలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీలో చిన్నారుల కోసం మొట్టమొదటి సారిగా ఈ నెల 31 నుంచి రెండు రోజుల పాటు నిర్వహించే రాష్ట్రస్థాయి బాల మహోత్సవ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు పిలుపునిచ్చారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలో రాష్ట్రస్థాయిలో నిర్వహించే చిన్నారుల పండుగ 'విజ్ఞాన్ బాల మహోత్సవ్-2కె25' పోస్టర్లను ఇప్పటికే విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ఆవిష్కరించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ 6వ తరగతి నుంచి 10వ తరగతి లోపు.. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్ విద్యార్థులు ఈ వేడుకలో పాల్గొనవచ్చని తెలిపారు.

CHANGE OF SURNAME

I, **ANNABHATHUNI BHUSHAIAH CHOWDARY** (Old Name), S/o. **Annabathuni Harinarayana**, Resident of Door No.4-17-38, Flat No.506, Trinity Classic, Golidonka, Itha Nagar, Tenali, Guntur District - 522201, Andhra Pradesh. I have changed my surname as **ANNABATHUNI BHUSHAIAH CHOWDARY** (New Name) S/o. **Annabathuni Harinarayana.** Hereafter my surname is known as **ANNABATHUNI BHUSHAIAH CHOWDARY** (New Name) S/o. **Annabathuni Harinarayana**.

CHANGE OF SURNAME

I, **ANNABHATHUNI LAKSHMI PRASANNA** (Old Name), W/o. **Annabathuni Bhushaiah Chowdary**, Resident of Door No.4-17-38, Flat No.506, Trinity Classic, Golidonka, Itha Nagar, Tenali, Guntur District - 522201, Andhra Pradesh. I have changed my surname as **ANNABATHUNI LAKSHMI PRASANNA** (New Name) W/o. **Annabathuni Bhushaiah Chowdary.** Hereafter my surname is known as **ANNABATHUNI LAKSHMI PRASANNA** (New Name) W/o. **Annabathuni Bhushaiah Chowdary.**

పది ఒరిజినల్ మార్క్స్ లిస్ట్ పోయినది

దేవళ్ళ వాసు, తండ్రి మస్తాన్ అను నేను పల్నాడు జిల్లా, మాచర్ల మండలం, మాచర్ల 20వ వార్డు నివాసినై యున్నాను. అయితే నాకు సంబంధించిన **హాల్ టికెట్ నెం : 1914601715** గాగల టెన్త్ ఒరిజినల్ మార్క్స్ మెమో కనబడకుండా పోయినది. ఎంత వెతికినను కనబడటం లేదు. ఎవరికైనా దొరికిన యెడల సెల్ నెం : **7842128258**కు తెలియజేయగలరు.

ప్రజలకు సేవ చేయడం బాధ్యత

విశాలాంధ్ర-నరసరావుపేట: సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ బాబు దావోస్ పర్యటన విజయవంతం అయిందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. టిడిపి కార్యాలయం లో సోమవారం ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వరల్డ్ ఎకనామిక్ ఫారం సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. సోషల్ మీడియాలో అనేక రకాలుగా మాట్లాడతారు వాటి గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు.

ఉత్తమ సొసైటీ కార్యదర్శిగా సాంబశివరావు

విశాలాంధ్ర-పెదకూరపాడు: అమరావతి మండల పరిధిలోని మునుగోడు సొసైటీ అభివృద్ధికి కృషి చేసిన ఉత్తమ సీఈఓగా మునుగోడు గ్రామానికి చెందిన బన్నారావు సాంబశివరావును 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం నరసరావుపేట లో జరిగిన వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు చేతుల మీదగా ప్రశంసపత్రం, జ్ఞాపికను ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా అమరావతి మండల ప్రజా ప్రతినిధులు, రైతులు, మునుగోడు సొసైటీ సిబ్బంది అభినందనలు తెలిపారు.

దళిత గిరిజన ప్రాధాన్యతలతో బడ్జెట్‌లో కేటాయింపులు ఇవ్వాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్రంలోని సామాజిక, ఆర్థిక అసమానతలను దృష్టిలో పెట్టుకుని దళిత గిరిజన ప్రాధాన్యతలకు అనుగుణంగా 2025-26 బడ్జెట్‌లో కేటాయింపులు జరపాలని దళిత గిరిజన బడ్జెట్ వాచ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక అరండల్‌పేటలోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల భవన్ హాలులో 'దళిత గిరిజన బడ్జెట్ వాచ్' గుంటూరు జిల్లా సమావేశం జిల్లా కన్వీనర్ మల్లెల చిన్నప్ప ఆధ్వర్యంలో జరిగింది. అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ సబ్‌ప్లాన్ లక్ష్యాలకు అనుగుణంగా దళిత గిరిజనులు, ఇతరుల మధ్య అభివృద్ధిలో నున్న అంతరాలను తగ్గించేందుకు దీర్ఘ కాలిక ప్రణాళికలు ప్రజల భాగస్వామ్యంతో రూపొందించి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ బి.రమణమూర్తి మాట్లాడుతూ ఎస్సీలు-17.03 శాతం, ఎస్టీలు-6.06 శాతం జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బడ్జెట్ వాచ్ జిల్లా అధ్యక్షులు చంద్ర నాయక్, మహిళా కోఆర్డినేటర్ హేమలత, నగర భేరి అధ్యక్షులు కృష్ణా నాయక్, నిర్మల, రమేష్, రవితేజ, రాజశేఖర్ పాల్గొన్నారు.

తల్లిదండ్రులను చూడకపోవడం దారుణం

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు

విశాలాంధ్ర-వినుకొండ : నవ మాసాలు మోసి పురిటి నొప్పులు భరించి, తన ప్రాణాలను ఫణంగా పెట్టి మనకు జన్మనిచ్చింది తల్లి. మనల్ని మనిషిగా తీర్చి దిద్దేది తండ్రి అటువంటివారిని, వారు వయస్సు మళ్ళిన తర్వాత చూడకుండా ఉండటం దారుణమని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. గుమ్మడి వృద్ధాశ్రమం, గుమ్మడి కళా పీఠం ఆధ్వర్యంలో సినీ నటులు గుమ్మడి వెంకటేశ్వరరావు, వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద "మాతృదేవోభవ" "పితృదేవోభవ" సభా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు పాల్గొని

ప్రసంగించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ల నాగేశ్వరరావు ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ. గుమ్మడి తన వృద్ధాశ్రమంలో భర్త, పిల్లలు, ఆస్తి లేకుండా, చూసే వారు లేని వారిని మాత్రమే చేర్చుకుంటున్నాడని అన్నారు. విలువలు కలిగిన వ్యక్తి గుమ్మడి అని కొనియాడారు. జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ కన్న తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలని వారితోనే మనం ఈ భూమి మీదకు వచ్చామన్న సంగతి మర్చిపోవద్దని, వారిని విస్మరించరాదని అన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ. మన వినుకొండ గుమ్మడి నిజమైన అవార్డులు అందజేస్తూ అనాధ వృద్ధులను మాత్రమే ఆశ్రమంలో చేర్చుకొని గుమ్మడి వెంకటలక్ష్మి వృద్ధులకు సేవలను అందిస్తున్నారని, సంఖ్యా బలంతో సంబంధం లేకుండా పది మంది అనాధ వృద్ధులను ఆదరిస్తున్నారని, ఆశ్రమంలో చనిపోయిన వారికి వారే అంత్యక్రియలు నిర్వహిస్తున్నారని, నేను కూడా వెళ్లి వాళ్ళ యోగక్షేమాలు విచారిస్తూ ఉన్నానని తెలిపారు. ఇఫ్టా జాతీయ కార్యదర్శి గని వృద్ధుల గురించి మానవ సంబంధాల గురించి పాడిన పాటలు ప్రేక్షకులను అలరింప చేశాయని, పద్య పోటీలు కేవలం అమ్మానాన్న పాటలతో ఆర్కెస్ట్రా పలువురిని ఆకర్షించాయి. ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు, మక్కెన, ముప్పాళ్ళ నాగేశ్వరరావు గుమ్మడి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన అతిధులను వారి అమ్మానాన్నలను ఫోటోలును బహుకరించారు. గుమ్మడి కళా పీఠం వారు చీఫ్ ఈఫ్ గా నియమతులైన సందర్భంగా జీవిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్, నాయకులు సంద్రపాటి సైదా, లాయర్లు సిద్దయ్య, సైదారావు, ఏజీపీ జ్ఞానేశ్వర్‌రావు, నల్లబోతుల రామకోటేశ్వరరావు, పి.వి.సురేష్, ఆయబుఖాన్, సద్దాం, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా / Bank of Baroda

పాలడుగు బ్రాంచ్-8442

డి.నెం.135/2ఎ, గ్రామ పంచాయతీ ఆఫీస్ దగ్గర, పోలేరమ్మ గుడి వీధి ఎదురు, పాలడుగు గ్రామం, మేడికొండూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522401, ఫోన్: 8977513971, Mail: VJPAGU@bankofbaroda.com

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,

ఋణగ్రహీత: 1.మెస్సర్స్ విజయసాయి ఎంటర్‌ప్రైజెస్, తరుపున యజమాని: శ్రీ అక్కపల్లి మల్లేశ్వరరావు, డోర్ నెం.3-266/4, ఎంపిపి స్కూల్ దగ్గర, కొర్రపాడు గ్రామం, మేడికొండూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522438, మెస్సర్స్ విజయసాయి ఎంటర్‌ప్రైజెస్ యొక్క యజమాని శ్రీ అక్కపల్లి మల్లేశ్వరరావు, తండ్రి: అక్కపల్లి రాములు, డి.నెం.193/1, హౌస్ నెం.3-266/4, కొర్రపాడు గ్రామం, మేడికొండూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522438 హామీదారు: శ్రీమతి అక్కపల్లి రాజేశ్వరి, భర్త: అక్కపల్లి మల్లేశ్వరరావు, డి.నెం.193/1, హౌస్ నెం.3-266/4, వార్డు నెం.10, కొర్రపాడు గ్రామం, మేడికొండూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522438.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి **తేది. 17-01-2024** న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది. 23-12-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.10,19,160.67 (అక్షరాల పది లక్షల పంతొమ్మిది వేల నూట అరవై రూపాయలు మరియు అరవై ఏడు పైసలు మాత్రమే)** ప్లస్ **తేది.24-12-2024** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది **29-05-2024** న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీన నోటీసును **తేది.04-06-2024 న వాడుక భాష మరియు ఇంగ్లీషు** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారం ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.17-01-2024** న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు ఇ-వేలం/ పబ్లిక్ వేలంలో విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు/ కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

ఆస్తి వివరములు :

గుంటూరు జిల్లా, మేడికొండూరు మండలం, కొర్రపాడు గ్రామం, వార్డు నెం.10, ఎలిమెంట్రీ స్కూల్ దగ్గర, పంచాయతి బజారు, డి.నెం.192/1, కొర్రపాడు గ్రామ డోర్ నెం.3-266/4 నందలి 150 చ॥గ॥లకు సమానమైన 126.00 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం మరియు అందులోని ప్రస్తుత భవనములు, నిర్మాణములు మరియు భవిష్యత్తు నిర్మించే నిర్మాణములకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** పేరేచర్ల మునలయ్య మరియు వేరోకరికి చెందిన ఆస్తి-30అ॥లు, **దక్షిణం:** పేరేచర్ల మునలయ్య మరియు వేరోకరికి చెందిన ఆస్తి-45అ॥లు, **పడమర:** మూగులూరి కోటేశ్వరరావు యొక్క ఆస్తి-30అ॥లు; **ఉత్తరం:** పంచాయతి బజారు-45 అ॥లు.

ఈ నోటీసు బ్యాంకువారికి ప్రస్తుతము అమలు లోనున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగము వాటిల్లకుండా జారీచేయబడినది.

స్థలం : పాలడుగు, తేది : 03-01-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా.

బ్యాంక్ ఆఫ్ బరోడా / Bank of Baroda

పాలడుగు బ్రాంచ్-8442

డి.నెం.135/2ఎ, గ్రామ పంచాయతీ ఆఫీస్ దగ్గర, పోలేరమ్మ గుడి వీధి ఎదురు, పాలడుగు గ్రామం, మేడికొండూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522401, ఫోన్: 8977513971, Mail: VJPAGU@bankofbaroda.com

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,

ఋణగ్రహీతలు : 1) శ్రీ శాఖమూరి నాయుడుబాబు, తండ్రి : శాఖమూరి కృష్ణ బ్రహ్మం, నివాసము : డోరు నెం.4-104, రామాలయం వీధి, పాలడుగు గ్రామము, మేడికొండూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522401, 2) శ్రీమతి శాఖమూరి నీలిమ, భర్త : శాఖమూరి నాయుడుబాబు, నివాసము : డోరు నెం.4-104, రామాలయం వీధి, పాలడుగు గ్రామము, మేడికొండూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522401, మరియు హామీదారు : శ్రీ శాఖమూరి సీతారామయ్య, తండ్రి : శ్రీ శాఖమూరి నాగేశ్వరరావు, నివాసము : డోరు నెం.5-159, పాలడుగు గ్రామము, మేడికొండూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522401.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి తేది. **05-11-2022** న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది. 04-11-2022** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.23,63,248.99 పై॥ (అక్షరాల ఇరవైమూడు లక్షల అరవైమూడు వేల రెండు వందల నలభైఎనిమిది రూపాయలు మరియు పైసలు తొంభైతొమ్మిది మాత్రమే)** ప్లస్ **తేది.29-10-2022** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది **01-02-2023** న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీన నోటీసును **తేది.04-02-2023 న వాడుక భాష మరియు ఇంగ్లీషు** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారం ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.05-11-2022** న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు ఇ-వేలం/ పబ్లిక్ వేలంలో విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు/ కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

ఆస్తి వివరములు :

గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా లోని గుంటూరు రెవిన్యూ ఏరియా, గుంటూరు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ పరిధిలోని డి.నెం.579, 578/1ఎ, 568/1ఎ, 567/ఎ నందలి "తిరుమల గార్డెన్స్- గరుడాద్రి"కి సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** టి. లక్ష్మీనారాయణ మరియు ఇతరుల యొక్క ఆస్తి, **ఉత్తరం :** టి. వెంకట సుబ్బయ్య మరియు ఇతరుల యొక్క ఆస్తి, **మరలా తూర్పు :** 40 అ॥ల వెడల్పుగల రోడ్డు మరియు టి. వెంకటేశ్వర్లు యొక్క ఆస్తి, **దక్షిణం :** టి. సాంబయ్య మరియు ఇతరుల యొక్క ఆస్తి, **మరలా తూర్పు :** టి. సాంబయ్య మరియు ఇతరుల యొక్క ఆస్తి, మరలా దక్షిణం : టి. వెంకటేశ్వర్లు యొక్క ఆస్తి, పడమర : టి. సదాశివరావు, టి. రాము యొక్క ఆస్తి మరియు నెం.1 లోని అమ్మకముదారు మంచికలపూడి శ్రీనివాసరావు యొక్క మిగిలిన ఆస్తి, మరలా ఉత్తరం : జి. రామ ప్రసాద్ మరియు ఇతరుల యొక్క ఆస్తి, మరలా పడమర : ఎ. చలపతిరావు యొక్క ఆస్తి, మరలా ఉత్తరం : ఎ. శ్రీదేవి యొక్క ఆస్తి. ఈ హద్దుల మధ్యగల 18360 చ॥గ॥లు లేదా 15351.34 చ॥మీ॥లకు సమానమైన విస్తీర్ణములో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు భాగమైన 50.50 చ॥గ॥లు లేదా 42.22 చ॥మీ॥లకు సమానమైన స్థలమునకు సంబంధించిన ఆస్తి. మరియు **బి షెడ్యూలు :** గుంటూరు రెవిన్యూ- గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, నందివెలుగు రోడ్, మానససరోవరం పార్క్ ఎదురు, డి.నెం.579, 578/1ఎ, 568/1ఎ, 567/ఎ నందు 18360 చ॥గ॥లు లేదా 15351.34 చ॥మీ॥లకు సమానమైన విస్తీర్ణములో ప్లింత్ ఏరియా 1190 చ॥అ॥ల (ఉమ్మడి ఏరియా కలుపుకొని) విస్తీర్ణములో నిర్మించిన "తిరుమల గార్డెన్స్ అపార్ట్‌మెంట్-గరుడాద్రి" పేరున గల 1వ అంతస్థులో డి బ్లాక్, రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.208 కి చెందిన అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు భాగమైన 50.50 చ॥గ॥లు లేదా 42.22 చ॥మీ॥లకు సమానమైన స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** మెట్లమార్గం మరియు ఉమ్మడి వరండా; **ఉత్తరం :** లిఫ్ట్ మరియు శూన్యాకాశము.

ఈ నోటీసు బ్యాంకువారికి ప్రస్తుతము అమలు లోనున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగము వాటిల్లకుండా జారీచేయబడినది.

స్థలం : పాలడుగు, తేది : 03-01-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా.

బ్యాంక్ ఆఫ్ బరోడా / Bank of Baroda

పాలడుగు బ్రాంచ్-8442

డి.నెం.135/2ఎ, గ్రామ పంచాయతీ ఆఫీస్ దగ్గర, పోలేరమ్మ గుడి వీధి ఎదురు, పాలడుగు గ్రామం, మేడికొండూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522401, ఫోన్: 8977513971, Mail: VJPAGU@bankofbaroda.com

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,

ఋణగ్రహీత: 1.ఆవుల వెంకట కోటేశ్వరరావు, 10-7-20, ఫ్లాట్ నెం.402, తిరుమల టవర్స్, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522403, సహ-ఋణగ్రహీత: మరణించిన శ్రీ కోటపాటి కొండయ్య తరుపున వారి చట్టబద్ధమైన వారసులు 1.కె.మౌనిక శరణ్య, తండ్రి: శ్రీ కోటపాటి కొండయ్య (లేటు), నివాసము: హెచ్ నెం.5-13-20/6, నాగార్జున నగర్ కాలని, సత్తెనపల్లి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522403, మరణించిన శ్రీ కోటపాటి కొండయ్య తరుపున వారి చట్టబద్ధమైన వారసులు 2.ఆర్.రాధిక చైతన్య, తండ్రి: శ్రీ కోటపాటి కొండయ్య (లేటు), నివాసము: హెచ్ నెం.5-13-20/6, నాగార్జున నగర్ కాలని, సత్తెనపల్లి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522403, మరణించిన శ్రీ కోటపాటి కొండయ్య తరుపున వారి చట్టబద్ధమైన వారసులు 3. ఎం.హారిక సౌజన్య, తండ్రి: శ్రీ కోటపాటి కొండయ్య (లేటు), నివాసము: హెచ్ నెం.5-13-20/6, నాగార్జున నగర్ కాలని, సత్తెనపల్లి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522403.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి తేది. **11-09-2024** న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది. 05-09-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.20,57,482.09 (అక్షరాల ఇరవై లక్షల యాభైఏడు వేల నాలుగు వందల యనభై రెండు రూపాయలు మరియు తొమ్మిది పైసలు మాత్రమే)** ప్లస్ **తేది.06-09-2024** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది **30-11-2024** న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీన నోటీసును **తేది.05-12-2024 న వాడుక భాష మరియు ఇంగ్లీషు** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారం ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.11-09-2024** న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు ఇ-వేలం/ పబ్లిక్ వేలంలో విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు/ కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

ఆస్తి వివరములు :

షెడ్యూలు-ఏ: గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రార్, సత్తెనపల్లి మండలం, సత్తెనపల్లి మునిసిపల్ పరిధిలోని, వడ్డవల్లి గ్రామ డి.నెం.11-3ఎ, 9వ వార్డు, సమీప డోర్ నెం.5-14-81నకు తూర్పు వైపుగల డోర్ నెం.5-14-84/3 నందలి మొత్తం 1876.4 చ॥గ॥లు లేదా 1568.67 చ॥మీ॥ల స్థలం (3.88 చ॥గ॥లు రోడ్డు వదిలిన తరువాత) అందులోని 1872.52 చ॥గ॥లు లేదా 1565.43 చ॥మీ॥ల విస్తీర్ణం నందలి "బృందావనం" పేరుతో నిర్మించబడిన అపార్ట్‌మెంట్ యొక్క మొత్తం స్థలమునకు **హద్దులు: తూర్పు:** కొప్పురావూరి అన్నపూర్ణమ్మ మరియు ఇతరుల యొక్క ఆస్తి-222.6అ॥లు, **దక్షిణం:** సత్తెనపల్లి-గుంటూరు రోడ్డు-76 అ॥లు, **పడమర:** చింతాడ సూర్యప్రకాశరావు మరియు ఇతరులకు చెందిన ఆస్తి-222.6అ॥లు; **ఉత్తరం:** డొంక రోడ్డు-76 అ॥లు.

షెడ్యూలు-బి: పైన తెలిపిన షెడ్యూలు-ఎ ఆస్థి నందు అవిభాజిత, అనిర్దేశిత మరియు విభజించుటకు వీలు లేని 49.74 చ॥గ॥లకు సమానమైన 41.58 చ॥మీ॥ల విస్తీర్ణము మరియు "బృందావనం" అపార్ట్‌మెంట్ లోని మూడవ అంతస్థు నందు 1125 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, స్టిల్ట్ ఫ్లోర్ 80 చ॥అ॥ల ఒక మిడ్ సైజ్ కార్ పార్కింగ్ ఏరియాతో పాటు, అన్ని కామన్ మరియు ఉమ్మడి హక్కులు, సౌకర్యములు, అన్ని అనుభుక్తపు హక్కులతో పాటు అసెస్‌మెంట్ నెం.1027017112, డోర్ నెం.5-14-86/1/27తో గల ఫ్లాట్ నెం.406 కి సంబంధించిన యావదాస్థి. **దీనికి హద్దులు: తూర్పు:** బృందావనం అపార్ట్‌మెంట్ యొక్క ఖాళీ ప్రదేశము, **దక్షిణం:** ఫ్లాట్ నెం.406 మరియు ఫ్లాట్ నెం.407కు మధ్య లిఫ్ట్ మరియు ఖాళీ ప్రదేశము, **పడమర:** ఫ్లాట్ నెం.406 మరియు ఫ్లాట్ నెం.403కు మధ్యగల ఉమ్మడి వరండా, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.406 మరియు ఫ్లాట్ నెం.405కు మధ్య లిఫ్ట్ మరియు ఖాళీ ప్రదేశము. **అందులోని ప్రస్తుత మరియు భవిష్యత్తులో కలిగే ఇంప్రూమెంట్స్‌తో సహా.**

ఈ నోటీసు బ్యాంకువారికి ప్రస్తుతము అమలు లోనున్న ఇతర చట్టబద్ధమైన హక్కులకు భంగము వాటిల్లకుండా జారీచేయబడినది.

స్థలం : పాలడుగు, తేది : 03-01-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా.

సమానపనికి సమాన వేతనం ఇవ్వాలి

విశాలాంధ్ర-వినుకొండ : మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ వర్కర్స్ చాలీచాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారని, పిల్లల్ని చదివించాలన్న, ఫీజులు కట్టలేని భారాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ అప్పులు తెచ్చి, వడ్డీలపై వడ్డీలు కడుతూ కుటుంబాల్ని పోషిస్తున్నారని, కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం వెంటనే అమలు చేయాలని, లేకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఏఐటీయూసీ పల్నాడు జిల్లా నాయకులు ఏ.మారుతి వరప్రసాద్ తెలిపారు. వినుకొండ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం, ఎం. శ్రీనివాసరావు అధ్యక్షతన శివయ్య భవన్, ఏఐటీయూసీ ఆఫీసులో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ పల్నాడు జిల్లా నాయకులు ఏ.మారుతి వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సంద్రపాటి సైదా, బూదాల శ్రీనివాసరావు, ఉలవలపూడి రాము, రాయభారం వందనం, కోపరపు మల్లికార్జున, అధిక సంఖ్యలో మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగం కార్మికులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఇంజనీరింగ్ విభాగానికి గౌరవ అధ్యక్షులుగా బూదాల శ్రీనివాసరావు అధ్యక్షులుగా, ఎం. శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శిగా, షేక్ నాగూర్ ఉపాధ్యక్షులుగా, పెద్దింటి స్వామి సహాయ కార్యదర్శిగా, మురికిపూడి నాసరయ్య, తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్ర నాగరాజు, డిసెంబరు, ఖాజా, రాముడు, బొమ్మి నాగరాజు, గాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థికసాయం

విశాలాంధ్ర-వినుకొండ : జనసేన క్రియాశీలక సభ్యుల బి.రాంబాబు కుటుంబానికి ప్రమాద బీమా చెక్కును జనసేన పార్టీ పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగ శ్రీను రాయల్ రూ.5 లక్షల చెక్కును బాధితులు కుటుంబాలకి అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ అధికార ప్రతినిధి పారెళ్ల అభిమన్యు (సభ్యత్వ వలంటీర్) కుటుంబ సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

'లెప్రసీ సర్వే' తనిఖీ

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి పట్టణంలో వివిధ ప్రాంతాలలో లెప్రసీపై జరుగుతున్న సర్వేలను జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం సోమవారం తనిఖీ చేశారు. నాజరుపేట, ఎన్విఆర్ కాలనీ, పినపాడు, సుల్తానాబాద్ తదితర ప్రాంతాలలో జరుగుతున్న లెప్రసీ సర్వేలను పరిశీలించి తగు సూచనలు చేశారు. సర్వేని సక్రమంగా నూరుశాతం నిర్వహించాలని లెప్రసీ రహిత సమాజం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి, సబ్ యూనిట్ అధికారి వంగల పున్నారెడ్డి, అందెబాలచంద్రమౌళి, శ్రీకంత ఉమాకాంత్, వార్డ్ హెల్త్ సెక్రటరీలు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజుల అభివృద్ధి, సంక్షేమం జగన్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర-చిలకలూరిపేట/మాచర్ల : ముదిరాజుల అభివృద్ధి, సంక్షేమం మాజీ సీఎం వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఆ పార్టీ మాజీ మంత్రి విడుదల రజని అన్నారు. సోమవారం విడుదల రజని కార్యాలయంలో రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కొర్నే నారాయణ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా మాజీ సీఎం జగన్ రాష్ట్రంలోని అట్టడుగు వర్గాలైన బీసీలను గుర్తించిన నేత ఆయననని, ముఖ్యంగా ముదిరాజులకు కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు నియమించడమే కాకుండా స్థానిక సంస్థల్లో సముచితస్థానం కల్పించి మార్కెట్ యార్డ్ చైర్మన్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌లుగా పలు నియోజకవర్గాల్లో నియమించిన ఘనత ఆయనకే చెల్లిందన్నారు. బీసీలు అంటే బ్యాక్ బోన్ అని నిరూపించిన నేత కూడా జగన్ అన్నారు. రాష్ట్రంలో ఉన్న 15 లక్షల మంది ముదిరాజులంత ఐక్యంగా సంఘ బలోపేతానికి కృషి చేయాలన్నారు. సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వైసీపీ ముదిరాజ్ సంఘ విభాగం రాష్ట్ర అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్ ముదిరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జగన్‌మోహన్ రెడ్డి కీలకమైన ముదిరాజ్ విభాగానికి అధ్యక్షుడిగా చేసిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా రాష్ట్రంలోని నియోజకవర్గాల్లో పర్యటించి వైసీపీ ముదిరాజ్ కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వెలుగు మద్దిలేటి స్వామి ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కోశాధికారి బాలబోయిన పాపారావు ముదిరాజు, రాష్ట్ర నాయకులు తుమ్మ శ్రీనివాసరావు ముదిరాజ్, కోటి, బాలు, ఈశ్వర్, గువ్వల సైదయ్య, బొడ్డు నరసింహారావు, సాయి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలి : ఎస్ఐ షఫీ

విశాలాంధ్ర-విజయపురి సౌత్ : రోడ్డు ప్రమాదాల నివారణకు ఆటోడ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని విజయపురిసౌత్ ఎస్ఐ షేక్ మహమ్మద్ షఫీ అన్నారు. సోమవారం సరిహద్దు ప్రాంతమైన నాగార్జున సాగర్ అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద ఆటో డ్రైవర్‌లకు ఎస్ఐ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆటో డ్రైవర్లు లైసెన్సులు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణికులను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి ఆటోలు నడపడం చట్టరీత్యా నేరమని, అధిక సంఖ్యలో ప్రయాణికులను ఆటోల్లో ఎక్కించవద్దని సూచించారు. ఎస్ఐ వెంట ఏఎస్ఐ సోమలా నాయక్, సిబ్బంది ఉన్నారు.

వ్యాధుల నియంత్రణకు పశు ఆరోగ్య శిబిరాలు : దిలీప్

విశాలాంధ్ర-దుర్గి : పశువుల ఆరోగ్య పరిరక్షణ, పాల ఉత్పాదకతను పెంచడానికి, వ్యాధులను నియంత్రించడానికి ప్రభుత్వం ఉచితంగా గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తుందని దుర్గి పశు వైద్యాధికారి డాక్టర్ డి.దిలీప్ అన్నారు. పశు ఆరోగ్య శిబిరాల్లో భాగంగా సోమవారం ధర్మవరం గ్రామంలో వైద్య పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దిలీప్ మాట్లాడుతూ గెదేలో పలు రకముల గర్భ సంబంధిత వ్యాధి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దిగుమర్తి సుబ్బారావు, పులి హరి, వివిఏ శ్రీనివాసరావు, పశు సంవర్ధక సహాయకులు, పశు పోషకులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఈగల్‌కు బ్రాండ్ అంబాసిడరే

విశాలాంధ్ర-తాడేపల్లి : మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడం అందరి బాధ్యత అని రాష్ట్ర మాదక ద్రవ్యాల ఐజీ రవికృష్ణ అన్నారు. సోమవారం వడ్డేశ్వరంలోని కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నేరాలు జరిగిన తరువాత కేసులు కట్టడం కంటే నేరాలు జరగకుండా నివారించడమే అత్యంత ముఖ్యమని తెలిపారు. ఎస్పీ సతీష్ కుమార్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ ఎస్పీ నగేష్, గుంటూరు నార్త్ జోన్ డీఎస్పీ సిహెచ్ మురళీ కృష్ణ, తాడేపల్లి సీఐ కళ్యాణ్ రాజు, వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇన్‌చార్జ్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్, సలహాదారు డాక్టర్ హబీబుల్లా ఖాన్, అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీధర్, ఎన్‌సీసీ లెఫ్టినెంట్ పావని తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయంలో నలుగురికి అవార్డులు

విశాలాంధ్ర-దాచేపల్లి : గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యుత్ కార్యాలయంలో అవార్డుల పంట పండింది. ఈఆర్ఓ విభాగంలో పని చేస్తూ ప్రభుత్వానికి మంచి ఆదాయాన్ని సమకూర్చి పెట్టిన ఏఏఓ సందీప్ కుమార్‌కు రెండోసారి ఉత్తమ అవార్డు వరించింది. దీంతో ఆయనకు సీపీడీసీఎల్ చైర్మన్ అండ్ ఎండీ అవార్డు ఇచ్చారు. జూనియర్ అసిస్టెంట్ సయ్యద్ మునీర్ అహమ్మద్, లైన్ మెన్ గాండ్ల గణేష్, అసిస్టెంట్ లైన్ మెన్ చెరుకూరి కోటేశ్వరరావుకు ఉత్తమ అవార్డులను ఎస్ఈ విజయ్ కుమార్, మాచర్ల ఈఈ నూతలపాటి సింగయ్య అందజేశారు. ఈ నేపథ్యంలో డీఈఈ వీరేశ్వరరావు, ఏఈలు భగవాన్, దండా నాగేశ్వరరావు, జూనియర్ ఇంజినీర్ వసంతలక్ష్మీ, ఈఆర్ఓ సిబ్బంది ఆశీర్వాదం, కిషోర్, వేణు గోపాలకృష్ణ, హమీద్, బడేసా, అనిల్ రెడ్డి, అలీ, అనూష, రామ్మోహనరావు, సైదమ్మ, వెంకట్ అభినందించారు.

హెల్మెట్ వాడకం తప్పనిసరి

విశాలాంధ్ర-తుళ్లూరు : జాతీయ భద్రతా మాసోత్సవాల సందర్భంగా తుళ్లూరు ట్రాఫిక్ పోలీసులు సోమవారం ప్రత్యేక బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి హైకోర్టు వరకు సాగింది. ర్యాలీ అనంతరం ట్రాఫిక్ సీఐ కోటేశ్వరరావు మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. హెల్మెట్ ధరించడం తప్పనిసరిగా చేయాలని, ఇది ప్రాణాలు కాపాడే కీలకమైన సాధనమని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకుండా రోడ్లపై సురక్షితంగా ప్రయాణం చేయాలని కోరారు. అదేవిధంగా నిబంధనలను అతిక్రమించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు.

9న బీసీల ర్యాలీని జయప్రదం చేయండి : కేసన

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: కేంద్ర ప్రభుత్వం 2025లో జరుపతలపెట్టిన జాతీయ స్థాయి జనగణనతో పాటే బీసీ కుల జనగణన జరపాలని, మండల్ సిఫారసులు అమలు చేయాలని, బీసీలకు రక్షణ చట్టం కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక లాడ్జిసెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి మార్కెట్ సెంటర్‌లోని జ్యోతిరావు పూలే విగ్రహం వరకు జరిగే నిరసన ర్యాలీలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు, బీసీ కుల సంఘ నాయకులు, రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ ప్రజా ప్రతినిధులు, బీసీ ప్రజానీకం పాల్గొని విజయవంతం చేయాలని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక చుట్టుగుంటలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యాలయంలో నిరసన ర్యాలీకి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓబీసీల సాధికారతకు సమగ్ర కులగణన తప్పనిసరిగా జరపాల్సిందేనన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఓబీసీకి చెందిన వారైనప్పటికి కులగణన చేపట్టుటకు అయిష్టత చూపెడుతూ మీనమేషాలు లెక్కిస్తున్నారని ధ్వజమెత్తారు. జాతీయ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలు అణగారిన వర్గాల ప్రజలను ఓటు బ్యాంకు గానే చూస్తున్నాయి తప్ప, సామాజిక న్యాయం అందించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు మల్లె ఈశ్వర్ రావు, రాష్ట్ర కో ఆర్డినేటర్ బ్రహ్మానంద శర్మ, బీసీ నాయకులు కోలా అశోక్, కొల్లూరి హనుమంత రావు, పారెపల్లి మహేష్, శివరాం బాబాజీ, రామకృష్ణ, ఉప్పుటూరి పేరయ్య, శ్రీకాంత్, వెంకట్రావు, నాగుల్ మీరా, ఆలా శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదు క్షుణ్ణంగా పరిశీలించండి: కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను కమిషనర్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే ప్రతి సమస్యను క్షుణ్ణంగా శాఖాధిపతులు ఫీల్డ్ లెవెల్ లో వెళ్లి, వెరిఫై చేసిన తర్వాతే తగిన పరిష్కారం అందిస్తున్నారని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వీఎంసీ పరిధిలోని ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నామని, ప్రధాన కార్యాలయంలోనే కాకుండా జోనల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఎంసీ అడిషనల్ కమిషనర్ డా.చంద్రశేఖర్, సీఈ శ్రీనాథ్ రెడ్డి, సీపీ ప్రసాద్, డీసీఆర్ సృజన, ఇంచార్జి సీఎంవోహెచ్ డా.సురేష్ బాబు, ఇంచార్జ్ ఎస్టేట్ ఆఫీసర్, అమృత్ పథకం జోన్ డైరెక్టర్ డాక్టర్ లత, ఎస్ఈలు సత్యనారాయణ, సత్యకుమారి, హార్టికల్చర్ డీడీ రామ్మోహన్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా.సోమ శేఖర్‌రెడ్డి, ఆర్ఎఫ్ఓ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రతిభ కనబరిచిన ముగ్గురు పేద విద్యార్థులకు పదివేల రూపాయలు చొప్పున 30 వేల రూపాయలను ఆర్థిక సహకారం అందజేశారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ కేవీవీఎస్‌వీ ప్రసాద శాస్త్రి సోమవారం తెలిపారు. మొవ్వ గ్రామానికి చెందిన మండవ సత్యనారాయణ సరస్వతీ దంపతులు, వారి కుమార్తె రత్నకుమారి జ్ఞాపకార్థం ప్రవాస భారతీయులు బొప్పన మల్లికార్జునరావు ఈ సహాయాన్ని అందజేసినట్లు వివరించారు. ఈ ఆర్థిక సహాయాన్ని బ్యాంకు విశ్రాంత అధికారి మండవ (బుజ్జి) కోటేశ్వరరావు చేతుల మీదుగా అందజేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మీకోసంకు మూడు అర్జీలు

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి మూడు అర్జీలు అందినట్లు తహశీల్దార్ కే మస్తాన్ తెలిపారు. మొవ్వ, పెదపూడి గ్రామాల నుంచి నివేశన స్థలాల కోసం ఈ అర్జీలు అందజేశారని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఈ.ఓ.పి.ఆర్.డి ఎం ఎస్ కే పరమాత్మ, ఏవో కే.శివప్రసాద్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది హాజరైనట్లు వివరించారు.

ప్రమాదంలో ఒకరి మృతి

విశాలాంధ్ర-వత్సవాయి: అదుపుతప్పి ట్రాక్టర్ కింద పడి వ్యక్తి చనిపోయిన సంఘటన మండలంలోని పోలంపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది గ్రామస్తులు తెలిపిన సమాచారం మేరకు పోలంపల్లి గ్రామానికి చెందిన పాదిల ఉపేంద్ర(24) పెంటేల వారి గూడెంలో బావిమట్టి పోలంపల్లికు తీసుకెళుతున్న సమయంలో అదుపుతప్పి ట్రాక్టర్ కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది

త్వరలో పెన్షన్లు తనిఖీ

విశాలాంధ్ర-కూచిపూడి: ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ నెలకు 6 వేల రూపాయలచొప్పున పెన్షన్ తీసుకునే డిజెబుల్ (దివ్యాంగులు) పెన్షన్ దారులను వారివికలాంగత్వం పున పరిశీలన (రీ వెరిఫికేషన్) చేయడానికి ప్రభుత్వం నిర్ణయంతీసుకున్నదని మొవ్వ ఎంపీడీవో జే విమాదేవి సోమవారం పేర్కొన్నారు. దీనిలో భాగంగానే జిల్లాలో ఈనెల 28 నుంచి పరిశీలన ప్రక్రియ ప్రారంభిస్తారని పేర్కొంటూ షెడ్యూల్ వివరాలు తెలిపారు. మండలంలోని 16 సచివాలయాలలో 13 37 దివ్యాంగులపెన్షన్ ఉన్నట్లు తెలిపారు. దీనిలో భాగంగానే తొలి విడతగా561 పెన్షన్లు పరిశీలించడానికి టైం టేబుల్ ప్రకటించారని ఆమె పేర్కొన్నారు. ఈ.ఎన్.టిడిజెబుల్ పెన్షన్స్ కూడా మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో పునః పరిశీలన చేస్తారని తెలిపారు. ప్రభుత్వం తెలిపినతారీకులవారీగా పెన్షన్ దారులు ఆయా ప్రాంతాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. మండలంలోని సంబంధిత పెన్షన్ దారులందరికీరెండు రోజులు ముందుగా సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు నోటీసు అందజేసి పెన్షనర్ యొక్క బయోమెట్రిక్ తీసుకోవాలని సూచించారు. పెన్షన్ దారులు వారికి కేటాయించిన తారీకులలోకచ్చితంగా హాజరుకావాలని ఎంపీడీవో సూచించారు.

కృష్ణమాదిగకు పద్మశ్రీ హర్షదాయకం

విశాలాంధ్ర - గుడివాడ : మాదిగ జాతికోసం అహర్నిశలు కృషి చేసి, ఆరోగ్యశ్రీ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అమలు కావడానికి ప్రధాన కారణమైన మందా కృష్ణమాదిగకు పద్మశ్రీ అవార్డును ప్రకటించడం గొప్ప విషయమని ఎపిఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల సుధాకర్ అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో మందా కృష్ణమాదిగకు పద్మశ్రీ అవార్డును ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇంటూరి గంజేంద్ర, అదంకి కమల్, కొడాలి బాలు, బనపూడి సురేష్, పసలాది శేఖర్‌లతో కలిసి కంచర్ల సుధాకర్ మాట్లాడుతూ మాదిగ జాతి కోసం అనేక పోరాటాలు చేసి ఎస్సీ వర్గీకరణను సాధించిన మందా కృష్ణమా దిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించడం జాతికే గర్వకారణమన్నారు. నంద మూరి బాలకృష్ణకు పద్మభూషణ్ ఇవ్వడం పట్ల అభినందనలు తెలిపే శారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఎన్.టి.ఆర్‌కు, దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్‌లకు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పసలాది సుధాకర్, బాబురావు, కలపాల కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థులకు బహుమతులు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: ఉషారామ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, తేలప్రోలు వారు ఈ నెల 24, 25 వ తేదీలలో డిప్లొమా విద్యార్థులకు జాతీయస్థాయి యువర్ ఫెస్ట్ - 2025 ను నిర్వహించగా గుడ్లవల్లేరు ఎ.ఎ.ఎన్.ఎమ్ అండ్ వి.వి.ఆర్.ఎస్.ఆర్. పాలిటెక్నిక్ విద్యార్థులు టెక్నికల్, కల్చరల్ ఈవెంట్స్‌లలో పాల్గొని ప్రథమ, ద్వితీయ బహుమతులను కైవసం చేసుకున్నారని ప్రిన్సిపాల్ ఎన్.రాజశేఖర్ పేర్కొన్నారు. అలాగే ఇటువంటి జాతీయ స్థాయి ఈవెంట్స్‌లో మా విద్యార్థులు పాల్గొన్న ప్రతి అంశంలో ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించడం ఆనందించతగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బహుమతులు సాధించిన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన అధ్యాపకులను మరియు వివిధ బ్రాంచ్ల విభాగాధిపతులను, ఈ.సి.ఈ. విభాగాధిపతి జి.వి.వి.సత్యనారాయణ, కంప్యూటర్ విభాగాధిపతి ఎ.కృష్ణ చైతన్య, ఏ.ఐ.ఎమ్.ఎల్ విభాగాధిపతి ఎన్.హేమంత్ లను యాజమాన్య సభ్యులు చైర్మన్ డాక్టర్ నాగేశ్వరరావు వల్లూరిపల్లి, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ సత్యనారాయణ రావు వల్లూరుపల్లి, కో-సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వల్లూరిపల్లి రామకృష్ణ, ప్రిన్సిపాల్ ఎన్. రాజశేఖర్ అభినందించారు.

విక్టర్ బాబుకు రెండోసారి అవార్డు

విశాలాంధ్ర-గన్నవరం: భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో వివిధ శాఖల్లో పనిచేసిన ఉత్తమ ఉద్యోగులకు ఆదివారం విజయవాడలో పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ నందు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నా డి.విక్టర్ బాబు రెండోవ సారి ఉత్తమ అధికారిగా ప్రశంస పత్రం పొందారు.ఈయన గతంలో 2016 లో అప్పటి జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు చేతుల మీదుగా మొదటిసారి ఉత్తమ అధికారిగా ప్రశంస పత్రాన్ని పొందారు.మరలా ఇప్పుడు అనగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశా చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు.విక్టర్ బాబు ఉపాధి కల్పన శాఖలో ప్రభుత్వ విధానాలను అనుసరించి యువతకు మార్గదర్శకాలను రూపొందించుకుని ప్రభుత్వం తరుపున జిల్లావ్యాప్తంగా అనేక ప్రయివేటు సంస్థలతో సయోధ్య కుదుర్చుకుని జిల్లా నైపుణ్యాభివృద్ధి శాఖ ను సమన్వయం చేసుకుని జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో విరివిగా జాబ్ మేళా కార్యక్రమాలను నిర్వహిస్తూ అటు కృష్ణాజిల్లా ఇటూ ఎన్టీఆర్ జిల్లాలకు ఉపాధి కల్పన శాఖ బాధ్యతలు నిర్వహిస్తూ ఉమ్మడి కృష్ణ జిల్లాలో అనేకమంది నిరుద్యోగులకు ప్రయివేటు రంగ సంస్థల్లో ఉపాధి కల్పించే దిశగా ముందుకు సాగిన విక్టర్ బాబు అన్నారు.విక్టర్ బాబును పలువురు అభినందించారు.

తపస్వి ఆహ్వాన నాటకోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ : తపస్వి కల్చరల్ ఆర్ట్స్, ఆంధ్ర నాటక కళా సమితి, కొడాలి బ్రదర్స్ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ నందమూరి తారక రామారావు కళాపరిషత్ వారి 8వ ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటకోత్సవములు సోమవారం ప్రారంభమయ్యాయి. మూడు రోజులు పాటు జరిగే నాటకోత్సవములు హనుమంత రాయ గ్రంథాలయం కళావేదికపై మొదటి రోజు కార్యక్రమాలను జెపి ప్రొడక్షన్స్ అధినేత, ఎన్ మల్లికార్జెడ్డి జ్యోతి ప్రజ్వలన చేయగా స్వాగత వచనాలను తపస్వి వ్యవస్థాపకుడు సూర్యదేవర జగన్నాధరావు చేశారు. వేదికపై తపస్వి అధ్యక్షుడు వేముల హజరత్తయ్య గుప్తా, సభాధ్యక్షులుగా అంబటి మధుమోహన్ కృష్ణ, గౌరవ అతిథులుగా వసంత నాగేశ్వరరావు, డాక్టర్ కామి నేని పట్టాభిరామయ్య, నటులు, దర్శ కులు డి రామకోటేశ్వరరావులు, ఆత్మీ య అతిథులుగా దొంతాల ప్రకాష్, ఉన్నవ రాధారాణిలు పాల్గొని అంతర్జాతీయ జానపద గాయనీమణి డాక్టర్ అరుణా సుబ్బారావు ఘనంగా సత్కరించారు. అతిథులు మాట్లాడుతూ సామాజిక చైతన్యాన్ని కలిగించేవి కళలని పండిత పామరులను రంజిం పచేసే కళ రంగస్థలమని రంగస్థలం సజీవమైన కళ అన్నారు.

ఆ నాటకోత్స వాలలో అంతర్జాతీయ జానపద గాయ నీమణి అరుణా సుబ్బారావుని సత్కరిం చుకోవటం ఎంతో సముచితమన్నారు. అదే వేదికపై ప్రథమ ప్రదర్శనగా రస ఝరి, పొన్నూరు వారి సమర్పణలో మోదుగ శ్రీ సుధ మూల కథకు పిన్న మనేని మృత్యుం జయరావు నాటకీక రణ చేయగా వైఎస్ కృష్ణేశ్వరరావు దర్శకత్వం వహించిన గురితప్పిన వేట నాటిక ప్రదర్శితమైంది.

గవర్నర్‌ను కలిసిన మండలి

విశాలాంధ్ర-అవనిగడ్డ: ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ని కలిశారు. ఆదివారం విజయవాడలో జరిగిన రాష్ట్ర గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయన రాజ్ భవన్‌లో ఏర్పాటు చేసిన ఎట్ హోమ్ కార్యక్రమంలో మండలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మర్యాదపూర్వకంగా కలిసి గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి అందిస్తున్న సహకారం పట్ల ధన్యవాదాలు తెలిపారు

కోడిపందేల నిర్వాహకుల అరెస్టు

విశాలాంధ్ర-వత్సవాయి: మండలంలోని కంభంపాడు - వేములనర్వ గ్రామ శివారులలో కోడిపందాలను నిర్వహిస్తున్నారని రాబడిన రహస్య సమాచారం మేరకు చిలకలు ఎస్సై సూర్య శ్రీనివాస్ జగ్గయ్యపేట ఎస్సై రాజు మెరుపు దాడి చేశారు. కోడి పందాలు నిర్వహించే వారి వద్దనుండి రూ.15వేలు, ఏడు కోళ్లు, 32 కోడి కత్తులు, 15 సెల్ ఫోన్లు, 39 బైకులు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా వారు తెలిపారు.

కళాశాలకు పరికరాలు వితరణ

విశాలాంధ్ర-అవనిగడ్డ: ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి అయిన డాక్టర్ రానం శెట్టి చంద్రశేఖర్ 30 వేల రూపాయలు విలువ గల పరికరాలను పంపిణీ చేశారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమాలలో డాక్టర్ చంద్రశేఖర్ తాను చదివిన కళాశాలలో విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులు లేటు సూర్యనారాయణమూర్తి జ్ఞాపకార్థం భౌతిక శాస్త్రం ప్రయోగశాలకు పరికరాలను ప్రిన్సిపాల్ ఎన్.వి నరసింహారావుకు అందజేశారు. అధ్యాపకులు బి.శ్రీధర్, ఎస్.వెంకట స్వామి వి.వి.ఎస్. ఆర్ కృష్ణారావు చంద్రశేఖర్‌ను అభినందించారు.

ఘనంగా ఎలక్ట్రిషన్ డే

విశాలాంధ్ర - గుడి వాడ : ది గుడివాడ తాలూకా ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రిషన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక ఎన్‌జీవో హోమ్‌లో ఎలక్ట్రిషన్ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ థామస్ అల్వా అడిసన్ వారసులు ఎలక్ట్రిషన్స్ సేవ చేసేవారన్నారు. అయన లేకుంటే లోకం చీకటిలో ఉండేదన్నారు. ఏ రంగంలో ఐనా కలిసి కట్టుగా ఉంటేనే హక్కులు సాధించుకోగలమన్నారు. రోజువారీ మీరు చేసే పని ప్రమాదకరం, దానికి ట్రయినింగ్ అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

నిడుమోలులో సమస్యలపై వినతి

విశాలాంధ్ర-కూచిపూడి: అపరిష్కృత సమస్యలపై దృష్టి పెట్టాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం నిడుమోలు సచివాలయంలో మీకోసంలోఅర్జీ అందజేశారు. నిడుమోలులో రైతు బజార్ ఏర్పాటు చేయాలని, దేవుడు మాన్యానికి వెళ్లే ప్రధాన రహదారి అభివృద్ధి చేయాలని గ్రామంలో అంతర్గత రోడ్లు అభివృద్ధి చేయాలని వీరాయిలంక గ్రామస్తుల స్మశాన వాటిక రహదారిని అభివృద్ధి పరచాలని, తదితర సమస్యలపై ఇంజనీరింగ్ అసిస్టెంట్ కె.రామ పూర్ణ సాయికు వినతిపత్రం అందించారు.

విశాలాంధ్ర
మంగళవారం 28 జనవరి | 2025

మందకృష్ణకు పద్మశ్రీ అవార్డుపై హర్షం

విశాలాంధ్ర-గన్నవరం: మాదిగల ఉద్యమ నేత మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావటం పట్ల మాదిగల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రవేటి మురళి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏ బి సి డి వర్గీకరణలో మాదిగలకు గుర్తింపు మందకృష్ణ మాదిగ గుర్తింపు తెచ్చారన్నారు. ఈ అవార్డుకు సహకరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాపారావు, ఏసుపాదం, జకరయ్య పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రైలు ఢీ కొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ కె.శివ సోమేశ్వరరావు సోమవారం తెలిపారు.ఆయన తెలిపిన వివరాలు ప్రకారం ముస్తాబాద్ నుండి గుణదల మధ్య ఉన్న డౌన్‌లైన్‌లో ఉన్న రైల్వే ట్రాక్ వద్ద సుమారు 45 నుండి 48 నుండి సం.ల గుర్తు తెలియన వ్యక్తి పట్టాలు దాటుతుండా రైలు ఢీ కొనడంతో తీవ్రంగా గాయ పడ్డాడు. అక్కడే పని చేస్తున్న కీమెన్ గమనించి 108కు సమాచారం అందించారు.వారు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతి చెందినట్లు డాక్టర్ సమాచారం అందించారు.మృతుడు ఎత్తు 5.6 తో కోలముఖం,చామన ఛాయ సన్నగా ఉన్నాడు. శరీరంపై బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్,బ్రౌన్ కలర్ టీషర్టుపై చారలు ఉన్నాయి.అంతకు మించి వివరాలు, అధారాలు లభ్యంకాలేదు.వివరాలు తెలిసినట్లయితే రైల్వే పోలీస్ స్టేషన్‌లో గాని 9989479720,9440627544లో సంప్రదించాలని కోరారు

స్కోడా కైలాక్ సరికొత్త ఆవిష్కరణ

విశాలాంధ్ర - విజయవాడ (చిట్టినగర్): స్కోడా కైలాక్ వాహనం భద్రతతోకూడిన లగ్జరీతో అత్యాధునికంగా రూపొందించటంతో వాహన ప్రియులకు ఆకర్షణీయంగా ఉందని ప్రసాదం పాడు సర్పంచ్ సరణాల బాలాజీ అన్నారు. ప్రసాదంపాడు వద్ద సోమవారం మహవీర్ స్కోడా షోరూమ్ లో కైలాక్ నూతన వాహనాన్ని ఆయన ఆవిష్కరించారు. మహవీర్ సీఈవో గలాడ ప్రమోద్ మాట్లాడుతూ కైలాక్ సరికొత్త కారుకు రివ్యూ లో ఫైవ్ పాయింట్ రేటింగ్ ముందున్నదని రూ 7.89 ధరతో వాహనప్రియులకు చేరువకానున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాదంపాడు మాజీ సర్పంచ్ బొప్పన హరికృష్ణ, కలిగివత ప్రెసిడెంట్ ఎస్ కె నాగూర్ జనరల్ మేనేజర్ సిహెచ్ రాజా, అసిస్టెంట్ మేనేజర్ విజయ్ కుమార్, టీం లీడర్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ల ధ్వంసంతో వినియోగదారుల విలవిల

విశాలాంధ్ర-విస్సన్నపేట : మండలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి, దానిలో ఉన్న రాగి, అల్యూమినియం చోరీలకు పాల్పడే ముఠాలతో రైతులు, వినియోగదారులు విలవిలలాడుతు న్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఈ తరహా ఘటనలు చోటు చేసుకుం టుండటంతో ఇటు పంటలకు అదను సమయానికి నీరందించలేక రైతులు గగ్గోలు పెడుతుండగా, ఈ నష్టాలను తట్టుకోలేక విద్యుత్ అధికారులు తల పట్టుకుంటున్నారు. విస్సన్నపేట మండలంలో గత కొంతకాలంగా విద్యుత్ ఉపకరణాల ధ్వంసం కొనసాగుతోంది. ఇప్పటికే మండలంలోని పలు గ్రామాల్లో రైతులు తమ సాగుభూములకు వినియోగి స్తున్న ట్రాన్స్‌ఫార్మర్లు పగిలిపోయాయి. ఇటువంటి ఘటనలు జరిగిన ప్రతి సందర్భంలోనూ రైతులు పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నా, ఈ ముఠాలోని ఒక్క సభ్యుడిని కూడా పోలీసులు పట్టుకోలేదు, ఎక్కడ దొంగిలించిన రాగి, అల్యూమిని యంను స్వాధీనం చేసుకున్న సందర్భాలు లేవు. ఇటు చోరీ ఘటనలు మాత్రం నిరాటంకంగా సాగుతూనే ఉండటంతో సాగులో ఉన్న పంటలకు అదనుకు నీరందించేందుకు అవసరమైన విద్యుత్‌కు ఎక్కడ అవాంతరాలు తలెత్తుతాయోనన్న ఆందోళనకు రైతులు గురవుతున్నారు. గత కొంతకాలం నుంచి ఈ చోరీ ఘటనలు ముదిరి, నిర్మాణంలో ఉన్న ఇంటికి ఏర్పాటు చేస్తున్న విద్యుత్ వైర్లు సైతం చోరీ చేస్తుండటంతో పరిస్థితి ప్రమాదకరంగా మారింది. గత కొద్ది కాలం నుంచి విస్సన్నపేట పట్టణంలోని శివారు ప్రాంతాల్లో నిర్మి స్తున్న ఇళ్లపై కూడా ఈ ముఠా కన్ను పడినట్లు తెలుస్తోంది. కొద్దికాలం క్రితం రెడ్డిగూడెం రోడ్డులో నిర్మాణంలో ఉన్న ఇంటికి కొత్తగా విద్యుత్ వైర్లు ఏర్పాటు చేయగా, వాటిని చోరీ చేసినట్లు సమాచారం. ఇదే విధానంలో పలు నిర్మిత గృహాల్లో చోరీలకు తెగబడుతు న్నట్లు సమాచారం. విస్సన్నపేట శివారు లోని కొన్ని కాలనీల్లో ఈ ముఠా మకాం వేసి, పథకం ప్రకారం చోరీలకు పాల్పడు తున్నట్లు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికైనా ఈ ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

22ఏను తొలగించాలని వినతి

విశాలాంధ్ర - ఘంటసాల: మండల పరిధిలోని ఎండకుదురు గ్రామస్తులు నిషేధిత జాబితా నుంచి తమ భూములు 22ఏను తొలగించాలని రైతులు మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరిని కోరారు. 352 ఎకరాల గయ్యాళి భూములను 22ఏ జాబితాలో చేర్చడం మూలంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు తెలిపారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించాలని రైతులు ఎంపీని కోరారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - ఘంటసాల: మండల పరిధిలోని తాడేపల్లి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని పశు వైద్యాధికారి పిన్నమనేని మనోజ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ ఉపసర్పంచ్ కొడాలి లక్ష్మణరావు వైద్య శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ పశువైద్య శిబిరాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పశువైద్యాధికారి మనోజ్ పశువులకు వైద్య సేవలు అందించారు

అర్జీల పరిష్కారంలో జాప్యం తగదు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ, డీఆర్ఓ కె. చంద్రశేఖర రావు మీకోసం కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు వారికి అందిన అర్జీలు సమగ్రంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలని, ప్రజల సంతృప్తి పెరగాలని, అందిన అర్జీలు గడువు లోపుగానే పరిష్కరించాలని అన్నారు. ఏదో ఒక ఎండార్స్‌మెంట్ ఇచ్చి క్లోజ్ చేయడం వలన రీ ఓపెన్ అయ్యే అవకాశం ఉందని, వాటికి తావు లేకుండా సమగ్రంగా పరిష్కరించా లన్నారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ మాట్లాడుతూ వివిధ శాఖల్లో కోర్టు కేసుల్లో తీసుకోవలసిన చర్యల పట్ల వెంటనే స్పందించాలని, కోర్టు దిక్కరణ కేసులు రాకుండా చూసుకోవాలని, రిటిపిటీషన్ లపై కోర్టు ఇచ్చిన తుది ఆదేశాలు అమలు చేయాలన్నారు. అర్జీల పరిష్కారంలో నాణ్యమైన పరిష్కారం రావడం లేదని, అందువల్ల రీ ఓపెన్ అవుతున్నాయని, కొన్ని శాఖల్లో రీ ఓపెన్ అయినవి కూడా గడువు దాటిపోవటం పట్ల అశ్చ్యం వ్యక్తం చేశారు.కుల ధృవీకరణ పత్రాలు జారీలో ప్రభుత్వం ఇచ్చిన ప్రొఫార్మ అనుసరించాలని, కులం, ఉపకులం వివరాలతో జారీ చేయవలసి ఉంటుందని తహసీల్దారుకు సూచించారు. డీఆర్ఓ కె. చంద్రశేఖర రావు మాట్లాడుతూ కలెక్టరేట్లో పిజిఆర్ఎస్, నోడల్ అధికారి అర్జీల పరిష్కారం గురించి కొంతమంది జిల్లా అధికారులకు పోన్ చేసినపుడు ఫోన్ ఎత్తడం లేదని తెలిసిందని, వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. వాట్సాప్ గ్రూపులో ఎప్పటికపుడు ఇస్తున్న ఇన్స్ట్రక్షన్స్ పట్ల అప్రమత్తంగా ఉండి అమలు పరచాలన్నారు. కె ఆర్ ఆర్ సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, పిజిఆర్ఎస్ నోడల్ అధికారి శ్రీదేవి మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కాక ఒకే దరఖాస్తు దారు పలుమార్లు రావడం గమనించాలని, ఆవిధంగా జరగరాదని, అర్జీదారునితో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవాలని అన్నారు. టాప్ టెన్ డిపార్ట్‌మెంట్లకు లాగిన్లు ఇస్తున్నట్లు వీరు పరిష్కరించిన అర్జీలకు ఆడిట్ చేయవలసి ఉంటుందని, పరిష్కరింపబడిన ప్రతి అర్జీదారునికి ఫోన్ చేసి సమస్య పరిష్కారం అయిందా లేదా ఎలా పరిష్కరించారు తెలుసుకోవాలన్నారు. మీకోసం అర్జీల్లో పామరు మండలం నిమ్మకూరు ఎన్టీఆర్ కాలనీకి చెందిన వంపుగాని రుక్మిణి దివ్యాంగురాలు, వీల్ చైర్ మంజూరు చేయాలని కోరగా కలెక్టర్ వెంటనే స్పందించి నూతన వీల్ చైర్ అందజేశారు. గుడివాడ మండలం తట్టిపర్రు గ్రామానికి చెందిన గుంజ నిర్మల కుమారి విజయవాడ సమీపంలో కానూరులో అపార్ట్‌మెంట్ కొని అద్దెకి ఇచ్చామని, బిల్డర్ వేరే వారికి కూడా రిజిస్ట్రేషన్ చేశారని, సమస్య పరిష్కరించాలని కోరగా కలెక్టర్ వెంటనే స్పందించి అపార్ట్‌మెంట్ యొక్క ఈసీ తీయించి ఎవరు పేరుతో ఉందో పరిశీలించాలని జిల్లా రిజిస్ట్రార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బందరు ఆర్డీఓ కే. స్వాతి, జడ్పీ సీఈఓ కె. కన్నమ నాయుడు, డిపిఒ జే. అరుణ, డి ఎం అండ్ హెచ్ ఓ డా. శర్మిష్ట, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

పశుపోషణలో సంరక్షణ ముఖ్యం

విశాలాంధ్ర-పమిడిముక్కల: పశువుల సంరక్షణకు పశుపోషకులు జాగ్రత్తలు చేపట్టాలని అపుడే గ్రామాల్లో పశుసంపద అభివృద్ధి చెందుతుందని గన్నవరం డివిద్రిఎ ఇ.ఓ. డా.శ్రీనివాస్ అన్నారు.సోమవారం కృష్ణాపురం పశువైద్య శాల పరిధిలోని మేడూరు లో మెగా పశువైద్య శిబిరం జరిగింది.ఈ సందర్భంగా ఆవులను గేదెలను మేకలు గొర్రెలను కోళ్ళు కు పరీక్షలు నిర్వహించి పశువులకు నట్టల నివారణ మందులు,లేగ దూడలకు ఏలిక పాముల నివారణ మందులు గొర్రెలకు బొబ్బ రోగం నివారణ టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో లేగ దూడల అందాల పోటీలు నిర్వహించగా యలమంచిలి మురళీ కృష్ణ (ఆవు దూడ) ప్రథమ, దేవరపల్లి మల్లిఖార్జున రావు (గేద దూడ) కి ద్వితీయ, వీర్ల గోపి(ఆవు దూడ) కి తృతీయ బహుమతి వచ్చిందని పశువైద్యులు డా,, ఎన్.ఈశ్వర్ తెలిపారు. పశుసంవర్ధక శాఖ ఎ.డి.(పామర్రు)డా,, సిహెచ్.శశి కుమార్, వీరంకిలాకు పశువైద్యులు డా,, నరేష్, డా,,వెంకటేష్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫార్మసీ కళాశాలలో జాతీయ సదస్సు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక గుడ్లవల్లేరు లోని వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల వారు అసోసియేషన్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మసీ వారి అనుసంధానంతో ఈనెల 27వ తేదీన జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు బయోటెక్నాలజీ బ్రేక్ త్రూస్ రీ డిఫైనింగ్ ఫార్మసీ త్రూ కటింగ్ ఎడ్జ్ రీసెర్చ్ అనే అంశంపై నిర్వహిం చారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కె ఆర్ ఎస్ సాంబశివరావు వైస్ ఛాన్సలర్ మాంగల్యతాన్ విశ్వ విద్యాలయం జబల్పూర్ మధ్యప్రదేశ్ నుండి విచ్చేయనున్నారు. గౌరవ అతిథిగా డాక్టర్ పి సుధాకర్ అసోసియేట్ ప్రొఫెసర్ బయోటెక్నా లజీ విభాగం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్ నుండి విచ్చేశారు. ఈ సదస్సుకు రిసోర్స్ పర్సన్స్ గా డాక్టర్ జి చంద్రయ్య, అసిస్టెంట్ ప్రొఫెసర్, బయోలాజికల్ సైన్సెస్ విభాగం, నైపర్ హైదరాబాద్ మరియు డాక్టర్ కె సోమేశ్వర రావు, వైస్ ప్రెసిడెంట్, కెమికల్ రీసెర్చ్ ఆపరేషన్స్, జీవన్ సైంటిఫిక్ టెక్నాలజీ లిమిటెడ్, హైదరాబాదు నుండి విచ్చేశారు. సదస్సు సాంప్రదాయంగా బీఫార్మసీ నాలుగో సంవత్సరపు విద్యార్థిని డిజివిస్సి గాయత్రి స్వాగతంతో ఆరంభం అయింది. ఈ కార్యక్ర మంలో వేదిక నలంకరించిన పెద్దలం దరిని మెమెంటో బహుకరించి సత్క రించారు. ఈ సదస్సులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థు లకు ప్రశంసా పత్రం మరియు మోమెంటో బహుకరించి ప్రోత్సహిం చారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సి పల్ తో పాటు సదస్సు కోఆర్డినేటర్ డాక్టర్ ఏ సాయి ధాత్రి, అధ్యాపకులు డాక్టర్ ఎస్ కే అమీనాబి, డాక్టర్ పి రవిశ, డాక్టర్ టి ప్రశాంతి, డాక్టర్ టి బాలకృష్ణ, బి సత్య శ్రీ పాల్గొన్నారు.

సంగీత సాహితీ సుధను చాటిన చిత్ర గీతాలాపన

విశాలాంధ్ర విజయవాడ కల్చరల్: శ్రీ కృష్ణదేవరాయ కళాపీఠం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కౌతా పూర్ణానందం కళావేదికపై సుస్వరాల రాయుడు పసుపులేటి రమేష్ నాయుడు సంగీతం సమకూర్చిన చిత్ర గీతాలాపన సంగీత సాహిత్య మాధుర్యాలను పంచుతూ జరిగింది. శ్రీ కృష్ణదేవరాయల వారి 554వ జయంతి సందర్భంగా సభాధ్యక్షునిగా వేమూల హజరత్తయ్య గుప్తా, గౌరవ అతిథిగా గాళ్ళ సుబ్రహ్మణ్యం, అతిథులుగా కమ్ముల శేషకుమార్, కునుకు రాజశేఖర్, చింతకాయల చిట్టిబాబు లు శ్రీకృష్ణదేవరాయ చిత్రపటానికి పూలదండలు వేసి అంజలి ఘటించి తెలుగు భాష ఔన్నత్యాన్ని, తెలుగు జాతి కీర్తిని భూ దిగంతాల వరకు చాటిన సాహితీ సమరాంగణ సార్వభౌముడు రాయలవారని అన్నారు. పరమత సహనశీలుడు, ఆంధ్రభోజుడు కృష్ణదేవరాయలని అన్నారు. సంస్కృతాంధ్ర కవి పండితుడయిన ఆయన రాజ్యంలో అష్టదిగ్గజాలతో సంస్కృతాంధ్ర భాషలు వెలుగొందాయని అన్నారు. అనంతరం జరిగిన చిత్రగీతాలాపనలో శ్రీదుర్గానాగమణి, మల్లేశ్వరి, శ్రావణి, కుసుమాంజలి, డేవిడ్ రాజు, జయప్రభు, అయ్యప్పన్, వెంకట్, చంద్రశేఖర్, జోసెఫ్, మధుసూదన్, శ్రీనివాసరావులు అనుబంధం ఆత్మీయత, దేవుడు చేసిన మనుషుల్లారా, దోర వయసు చిన్నది, శివరంజని నవరాగిణి, జోరు మీదున్నావు, చూడు పిన్నమ్మ వంటి ఇత్యాది పాటలను రసరమ్యంగా పాడి వినిపించారు.

ఎన్టీఆర్‌కు భువనేశ్వరి నివాళి

విశాలాంధ్ర - చల్లపల్లి: ఎన్టీఆర్ పార్కులో నూతనంగా ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ మోడల్ స్కూల్కు వచ్చిన భువనేశ్వరి టీడీపీ నేతల విజ్ఞప్తితో తిరిగివెళుతూ విగ్రహానికి నివాళులు అర్పించారు. టీడీపీ నేతలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున అక్కడకు చేరుకుని భువనేశ్వరికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై బొబ్బా గోవర్ధన్, నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, ఎంపీపీ కోట విజయరాధిక, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, డీసీ ఛైర్మన్ నిడమానూరి దిలీప్‌కుమార్, పార్టీనేతలు ముమ్మనేని నాని, మిక్కిలినేని మధు, రావి చిట్టి, మోర్ల ప్రసాద్, బోలెం నాగమణి, ఎంపీటీసీ పైడిపాముల స్వప్న, పరిశె మౌళి, మోర్ల శివ, గుత్తికొండ వంశీకృష్ణ, దేవభక్తుని గోపాలకృష్ణ, కోట పద్మావతి, కైతేపల్లి శ్రీనివాసరావు, బోలెం రామారావు, అంబటి భువనేశ్వరరావు, షేక్ నబీఘోరీ, బాలకోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సబ్ జోన్ క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గన్నవరం: ఈ నెల 24,25 తేదీలలో గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం లో జరిగిన గన్నవరం సబ్ జోన్ కీడలలో గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు నైపుణ్యం ప్రదర్శించి విజేతలు గా నిలిచారని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జి వి. రవి బాబు సోమవారం నాడు పత్రికలకు తెలిపారు.కాగా సీనియర్ బాలుర విభాగంలో ఖో ఖో ప్రథమ స్థానం, జూనియర్ ఖో ఖో ప్రథమ స్థానం, కబడ్డీ జూనియర్స్ విభాగం లో గన్నవరం, మరియు కేసరపల్లి సంయుక్త ప్రథమ స్థానం, షటిల్ బాడ్మింటన్ సీనియర్, జూనియర్ విభాగం లో ప్రథమ స్థానం, త్రో బాల్ సీనియర్ విభాగం ద్వితీయ స్థానం, సాఫ్ట్ బాల్ సీనియర్, జూనియర్ విభాగం లో పాఠశాల జట్లు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు రవి బాబు తెలిపారు. ప్రతిభ కనబరచి సెంట్రల్ జోన్ కు అర్హత సాధించిన విద్యార్థులను, వీరికి శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన పాఠశాల వ్యాయమ విద్య సహాయకులు ధనియాల నాగరాజు, షేక్ మీరా సాహెబ్ ను అలాగే స్థానిక సాంఘీక సంక్షేమ వసతి గృహము విద్యార్థులను ప్రోత్సహించిన వార్డెన్ యం.ఐ. ప్రకాష్ ను రవి బాబు తో పాటు పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

చల్లపల్లి రాజా కోటకు భువనేశ్వరి సందర్శన

విశాలాంధ్ర - చల్లపల్లి: సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చల్లపల్లి రాజా కోటను సందర్శించారు. ఎన్టీఆర్ మోడల్స్కూల్కు వచ్చి తిరిగివెళుతూ కోటకు వెళ్లారు. కోట పరిసరాలు, ఆవరణలోని విగ్రహాలు, రాజా వారి వంశ వృక్షం, కోటలోని గదులను పరిశీలించారు. మెట్లు ఎక్కి పైఅంతస్తుకు సైతం వెళ్లారు. స్నేహితురాలితో కలిసి చల్లపల్లి రాజా విగ్రహం వద్ద ఫొటోలు దిగారు. శాఖమూరి వెంకట చలపతిబాబు కోట వివరాలను భువనేశ్వరికి తెలియచేశారు. మేనేజర్ కోటేశ్వరరావు, పాఠశాల హెచ్ఎం రాజ్యలక్ష్మి, టీడీపీ నేత రావి చిట్టిలు భువనేశ్వరికి స్వాగతం పలికారు. భువనేశ్వరినీ, స్నేహితురాలినీ దుశ్శాలువాలతో సత్కరించారు.

భూకబ్జా పై ఆందోళన

వీపీఆర్ బాధితులు అంపాపురంలో పోరు

విశాలాంధ్ర-విజయవాడ: ఎంతో కష్టపడి పిల్లలు కోసం కొనుగోలు చేసుకున్న స్థలాలపై కబ్జాదారులు కన్నుపడటంతో చేసేదిలేక బాధితులు ఆందోళన బాట పట్టారు. కృష్ణా జిల్లా బాపులపాడు మండలం అంపాపురంలో వీపీఆర్ బాధితులు సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్యారడైజ్ 1, 2 వెంచర్లలో తాము కొనుగోలు చేసిన స్థలాలను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమించి వ్యవసాయ భూములుగా మార్చారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున బాధితులు తరలి రావడంతో ఆ ప్రాంతంలో స్వల్ప ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.తమ స్థలాలను రీ సర్వే చేసి తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఆరోపించారు. భూ కబ్జాదారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.

ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. అప్పులు చేసి పిల్లల కోసం కొనుగోలు చేసిన స్థలాలపై ఆక్రమణదారుల కన్ను పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. పదేళ్లుగా కాపాడుకుంటూ వస్తున్న తమ స్థలాలను పరిరక్షించాలని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు...

బాధితులు ర్యాలీగా తరలివెళ్లి మచిలీపట్నంలో కలెక్టర్‌కు అర్జీ అందజేశారు. జరిగిన విషయాన్ని ఆయనకు విన్నవించారు. తమకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆందోళనగా ఉందని, కబ్జాదారుల నుంచి తమ స్థలాలను వెంటనే కాపాడాలని వేడుకున్నారు. అధికారులకు తగు ఆదేశాలు జారీ చేయాలని వీపీఆర్ఎస్ లో వినతిపత్రం అందజేశారు

పవన్‌కు మెరిటోరియస్ అవార్డు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కేబీఎన్ కళాశాల కామర్స్ అధ్యాపకుడు డి.పవన్ కుమార్ చేసిన సేవలకు గుర్తింపుగా ఎన్ ఎస్ ఎస్ మెరిటోరియస్ అవార్డు లభించింది. ఆదివారం జరిగిన గణతంత్ర వేడుకల్లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ చేతుల మీదుగా పవన్ ఈ అవార్డు అందుకున్నట్లు కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి తెలిపారు. విజయవాడలో ఇటీవల సంభవించిన వరదలు, దసరా ఉత్సవాలు, భవానీ దీక్షల విరమణ సందర్భాల్లో పవన్ చూపిన చొరవ, తన బృందాలతో సమర్థంగా నిర్వహించిన సేవాకార్యక్రమాలకు గాను ఈ అవార్డుకు ఎంపికయ్యారని ఆమె పేర్కొన్నారు. తమ కళాశాల అధ్యాపకుడు పవన్ కుమార్ కు ఈ అవార్డు లభించడం పట్ల కళాశాల సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు, హిందూ హై స్కూల్ పరిపాలనాధికారి డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ పి.ఎల్.రమేష్, డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు అభినందనలు తెలిపి, ఘనంగా సత్కరించారు.

గర్భాశయ క్యాన్సర్ పై అవగాహన అవసరం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సకాలంలో గుర్తించడం, సరైన అవగాహన పెంచుకోవడం ద్వారా గర్భాశయ క్యాన్సర్ ని అదుపులో ఉంచడం, కొన్ని సందర్భాల్లో నివారించడం కూడా సాధ్యమవుతుందని ప్రముఖ వైద్యురాలు కె.గీతాదేవి అన్నారు. ఆయుష్ హాస్పటల్ సహకారంతో కె.బి.ఎన్. కళాశాల యు.జి.సి, ఉమెన్ స్టడీస్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సర్వైకల్ అండ్ బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గీతాదేవి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నమోదయ్యే క్యాన్సర్ కేసుల్లో నాలుగో వంతు కేసులు మనదేశంలోనే నమోదవుతున్నాయని, ఈ విషయాన్ని గమనించి మహిళలు ఆరోగ్యం పట్ల పూర్తి శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. బ్రెస్ట్ అండ్ సర్వైకల్ క్యాన్సర్ లక్షణాలను గుర్తించడం, వ్యాక్సిన్ అందుబాటు, పాటించాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను గీతాదేవి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. బాధ్యతలు, లక్ష్యాలు అంటూ మహిళలు తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తారని, దీనివల్లే వ్యాధులకు గురయ్యే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటున్నాయన్నారు. 'పాప్ స్మియర్' టెస్ట్ ద్వారా సర్వైకల్ క్యాన్సర్ ను ముందుగానే గుర్తించవచ్చన్నారు. హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా ఈ వ్యాధి బారిన పడకుండా ఉండవచ్చన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ యువతులు ఆరోగ్య విజ్ఞానం పెంచుకుని, తమతో పాటు తమ కుటుంబ ఆరోగ్యం పట్ల కూడా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఐక్యుఏసి కోఆర్డినేటర్ షమీమ్ పాల్గొన్నారు. ఉమెన్ స్టడీస్ సెంటర్ సమన్వయకర్తలు కె.స్వాతి, పి.స్వప్న కార్యక్రమాన్ని నిర్వహించారు.

పారిశుధ్య కార్మికులకు నూతన రిక్షాలు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక గుడ్లవల్లేరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య పనుల నిమిత్తం వినియోగించే రిక్షాలు అవసరం ఉండటంతో ఒక్కొక్క రిక్షా 30,000 రూ. చొప్పున 1,50,000 రూ.లతో 5 రిక్షాలను కొనుగోలు చేసి సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు స్థానిక నాయకుల సమక్షంలో పారిశుధ్య కార్మికులకు అందజేయడం జరిగిందని గుడ్లవల్లేరు పంచాయితీ కార్యదర్శి ఎజె ఎల్ నరసింహారావు తెలిపారు. అలాగే రిక్షాలతో పాటు పారిశుధ్య కార్మికులకు అవసరమైన పనిముట్లను కూడా వారికి అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. గుడ్లవల్లేరు ఎంపిడిఓ విజయసారథి, గుడ్లవల్లేరు మాజీ సర్పంచ్ చాపరాల బాలాజీ, పంచాయితీ సిబ్బంది మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

నేడు అవనిగడ్డలో జాబ్ మేళా

విశాలాంధ్ర-అవనిగడ్డ: ప్రభుత్వడిగ్రీ కళాశాలలో మంగళవారం ఉదయం నైపుణ్యాల అభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డి విక్టర్ బాబు మరియు ఏపీ ఎస్ ఎస్ డి సి సంస్థ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి సురేష్ కుమార్ లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో, హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, %ూఖ% ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్ వంటి ప్రముఖ కంపెనీలు వారు పాల్గొంటున్నారని ఈ కంపెనీ లలో గల ఉద్యోగాలకు 10వ తరగతి, ఐటిఐ(ఫిట్టర్స్, ఎలక్ట్రీషియన్స్), ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన 18 నుండి 30 సంవత్సరాల లోపు వారు అర్హులని, ఎంపిక అయిన వారికి ఆకర్షిత వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా ఎంపిక చేయనున్నట్లు చెప్పారు మరిన్ని వివరాలకు 79955 34572, 63006 18985 సంప్రదించాలన్నారు.

మత్స్యశాఖ కమిషనర్‌గా రామశంకర్ ఎంపికపై హర్షం

విశాలాంధ్ర-అవనిగడ్డ: రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్‌గా రిటైర్డ్ ఐ ఎ ఎస్ అధికారి, మత్స్యశాఖ మాజీ కమిషనర్ రమశంకర్ నాయక్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రామశంకర్ నాయక్ 2015 నుంచి 2018 వరకు మత్స్యశాఖ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహిస్తూ రిటైర్డ్ అయ్యారని తెలిపారు. వారు పనిచేసిన కాలంలో మత్స్యశాఖ ను ఎంతో సమర్థ వంతంగా నిర్వహించారన్నారు. కూటమి ప్రభుత్వం సమర్థ వంతమైన అధికారుల సేవలకు గుర్తింపు ఇవ్వడంతోపాటు వారి సేవలను వినియోగించుకుంటుందనే అందుకు నాయక్ ను తిరిగి మత్స్యశాఖ కమిషనర్ గా నియమించడమే గొప్ప ఉదాహరణ అని లకనం చెప్పారు.

పారిశుధ్య కార్మికుల నియామకాల్లో రాజకీయాలా: బుద్దే రాజా

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : పారిశుధ్య కార్మికుల పోస్టుల నియామకాల్లో రాజకీయాలు చేయెద్దని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుద్దే రాజా తెలిపారు. నగరపాలక సంస్థ నుండి కొత్తగా పారిశుధ్య కార్మికులను తీసుకుంటున్న నేపథ్యంలో ద్వాక్రా గ్రూపుల్లో ఉండి ఇప్పటికే కాంట్రాక్ట్ పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు సీనియారిటీ ప్రకారం పోస్టుల్లో అవకాశం కల్పించాలని కోరుతూ విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రను కలిసి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుద్దే రాజా, అధ్యక్షులు ఎస్వీఎస్ చలం, మినిస్టీరియల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు రారా రాంబాబు, తుపాకుల ప్రతాప్ తదితరులు కమిషనర్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత అదేళ్లగా నగరంలో అదనపు పారిశుధ్య కార్మికుల అవసరం ఏర్పడినపుడు అనగా కరోనా, దసరా, భవాని మాలలు, స్వచ్ఛ సర్వేక్షన్, సిల్ట్ తొలగింపు, ఎన్నికలు, అత్యవసర పనులు, ఈ మధ్యకాలంలో వచ్చిన వరదలు సందర్భంగా సుమారు 60 మంది కాంట్రాక్ట్ కార్మికులు రెగ్యులర్‌గా పనిచేయాలన్నారు. నగరంలో జరుగుతున్న ముఖ్యమైన కార్యక్రమాల్లో పారిశుధ్య కార్మికులు అవసరమైనప్పుడల్లా వచ్చి పనిచేస్తున్నట్లు తెలిపారు. వీరంతా కూడా ఎప్పటినుండో ద్వాక్రా గ్రూపుల్లో కూడా ఉన్నారని, పారిశుధ్య కార్మికుల పోస్టుల్లో రాజకీయాలు చేయకుండా పనిచేసే కార్మికులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. వీఎంసీ నుండి అదనంగా తీసుకోనున్న పారిశుధ్య కార్మికుల పోస్టులకు సీనియారిటీ ప్రకారం తీసుకోకపోతే ఉద్యమాన్ని నిర్వహిస్తామని, అవసరమైతే న్యాయపోరాటానికి కూడా సిద్ధమని హెచ్చరించారు.

డాక్యుమెంట్లు పోయినవి

కృష్ణా జిల్లా, విజయవాడ, సమీప డోర్ నెం.13-9, ప్రక్కన డోర్ నెం.11-65 (ఆర్.యస్.నెం.57/6). ఆర్.ఆర్ బికెన్ దగ్గర. గాంధీగారి వీధి. యనమలకుదురు లాకులు, యనమలకుదురు గ్రామ పంచాయితి, పెనమలూరు మండలం కావురునస్తులు మల్లవల్లి సీతారామయ్య గారి కుమారుడు శ్రీ మల్లవల్లి రామ కోటేశ్వరరావు గారికి సంబంధించిన R.S.D దస్తావేజు నెం.10604/2018 బ్యాంక్ నందు మైగ్రేషన్ జరుగుచుండగా పోయినవి. కావున సదరు దస్తావేజులు ఎవ్వరికైన దొరికిన యెడల ఈ క్రింది వారికి తెలియజేయ ప్రార్థన.

ఆథరైజ్డ్ ఆఫీసర్
భారతీయ స్టేట్ బ్యాంక్, RACPC-II, VJA

డీసీపీగా కేజీవీ సరిత బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: విజయవాడ పోలీస్ కమిషనరేట్‌లో డీసీపీ(అడ్మిన్)గా కేజీవీ సరిత బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సాధారణ బదిలీలో భాగంగా సీఐడీ ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఎస్పీగా విధులు నిర్వహిస్తూ విజయవాడ పోలీస్ కమిషనరేట్‌లో అడ్మిన్ డీసీపీగా బదిలీ పై వచ్చారు. సోమవారం పోలీస్ కమిషనర్ ఎస్వీ.రాజశేఖరబాబును ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం డీసీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

ఆర్డీవోకు పురస్కారం అభినందనీయం

విశాలాంధ్ర - గుడివాడ : విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన సందర్భంగా 76వ గణతంత్ర దినోత్సవంలో గుడివాడ ఆర్డీవో & గుడివాడ మున్సిపల్ ప్రత్యేకాధికారి బాలసుబ్రహ్మణ్యం అయన కార్యాలయంలో గుడివాడ మున్సిపల్ షాప్స్ అసోసియేషన్ అధ్వర్యంలో ఘనంగా సోమవారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు నవోదయ శ్రీనివాస్, సయ్యద్ గఫార్, కొత్త సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యాప్రమాణాల పెంపునకు కృషి

విశాలాంధ్ర-వి స్సన్న పేట టౌన్: తమ గ్రామంలో విద్యాప్రమా ణాలు పెంపొందించే దిశగా తనవంతు కృషి చేస్తానని ఆర్‌బిఎన్(రాష్ట్రీయ బ్రాహ్మణ పరిషత్తు) జాతీయ అధ్యక్షుడు, నరసాపురం గ్రామ ప్రముఖుడు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు అన్నారు. వివిధ అంశాల్లో ప్రతిభ కనబరిచిన స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆయన తనవంతు ప్రోత్సాహకంగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామంలోని జడ్పీ, గురుకుల పాఠశాలల ఏర్పాటుకు తనవంతుగా భూమిని విరాళమిచ్చి, విద్యాలయాల ఏర్పాటుకు కృషి చేశానని, ఇకపై ఇక్కడి విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, ఇతర అవసరాలకు తనవంతు ఆర్థిక సహకారమందించనున్నట్లు ప్రకటించారు. హెచ్‌ఎం శోభాలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జమున వర్ధంతి

విశాలాంధ్ర- విజయవాడ: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జమున కళా పీఠం ఆధ్వర్యంలో సినీనటి జమున 2వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాపీఠం అధ్యక్షుడు గద్దం లక్ష్మణరావు పేదలకు పండ్లు పంపిణీ చేశారు. సినీరంగంలో వివిధ పాత్రల్లో నటించి వినూత్నమైన నటనా చాతుర్యంతో ప్రేక్షకుల ఆదరాభిమానాన్ని జమున సొంతం చేసుకుందని లక్ష్మణరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాపీఠం సభ్యులు లంకా రాంబాబు, భవరాజు ఫణికుమార్, పొన్నూరు కుమార్, వి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి అభివృద్ధికి నిధులు సాధిస్తాం: ఎంపీ

విశాలాంధ్ర - ఘంటసాల: తాగునీటి అభివృద్ధి కోసం నిధులు సాధిస్తామని ఎంపీ బాలశౌరి అన్నారు. సోమవారం ఘంటసాల మండలం యండకుదురులో బీపీసీఎల్‌సీఎస్‌ఆర్ నిధులు రూ.15 లక్షలతో రక్షిత మంచినీటి పథకం ఆధునీకరణ పనులకు ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలపై భారం పడకుండా ఇటీవల తాగునీటి సమస్యపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, తాను ప్రధాని నరేంద్రమోడీని కలిసి వివరించారన్నారు. తద్వారా విడుదలయ్యే నిధులతో త్రాగేందుకు అనువైన భూగర్భ జల వనరులు లేక తాగు నీటికి ఇబ్బంది పడే గ్రామాలను గుర్తించి సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల సౌభాగ్యమే దేశ సౌభాగ్యం అని, స్వచ్ఛమైన తాగు నీటి సరఫరాకు సీ. ఎస్. ఆర్. నిధులు తెచ్చిన ఎంపీ బాలశౌరికి ధన్యవాదములు తెలిపారు. నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్(రాజా) , రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, తెదేపా నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, సర్పంచ్ ముళ్ళపూడి పట్టాభి రామారావు, ఉప సర్పంచ్ అయినపూడి భాను ప్రకాష్ ఎంపీటీసీ సిద్దినేని కుమార్ రాజా, అధికారులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నగరంలో కలెక్టర్ పర్యటన

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : నగరంలో పారిశుద్ధ్య పరిస్థితులను సోమవారం జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ నగరంలోని పలు ప్రాంతాలలో పర్యటించారు. బస్టాండ్ సెంటర్ వద్ద నుండి కోనేరు సెంటర్, పోర్టు రోడ్డు, రైల్వే స్టేషన్ వరకు పర్యటించి పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. నగరంలో ప్రతి షాపు ముందు డస్ట్‌బిన్ ఏర్పాటు చేసుకోవాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడకుండా డస్ట్‌బిన్ ఉపయోగించాలని షాపు యజమాను లకు సూచించారు. ముఖ్యంగా టిఫిన్ బండ్లు, టీ స్టాల్స్ వద్ద తాగేసిన టీ కప్పులు, అక్కడ పడవేయకూడదని, షాపుల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు. షాపుల వద్ద శానిటేషన్ సిబ్బంది వాహనాల్లో చెత్తను సేకరించి తరలిస్తారని తెలిపారు. ఈ అంశాలపై షాపుల వారికి అవగాహన కల్పించాలని, మునిసిపాలిటీ వాహనాల ద్వారా చెత్త సేకరించే సమయాలు వారికి ముందుగా తెలియజేయాలని సూచించారు. బేబి సెంటర్ వద్ద నుండి ఆర్‌ఆర్ భవన్ వెనుక రోడ్డులో రోడ్డు వెంబడి పాడయిన వాహనాలు, విడిభాగాల స్క్రాఫ్ తో మార్జిన్ ఆక్రమణలు గమనించిన కలెక్టర్ వారిని క్లియర్ చేయించాలని ఆదేశించారు. కూరగాయల మార్కెట్‌లో కేటాయించిన స్థలానికి మించి ముందుకు వచ్చిన షాపులు వెనక్కి జరిపించాలని, షాపుకు కేటాయించిన స్థలంలోనే వ్యాపారం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిలయన్స్ మార్ట్ వద్ద బయట చెత్తను గమనించిన కలెక్టర్ రిలయన్స్ సిబ్బందికి క్లాస్ తీసుకున్నారు. పోర్టు రోడ్డులో లైబ్రరీ ఎదుట ఏర్పాటు చేసిన టీ స్టాల్ మార్జిన్ ఆక్రమించి ఏర్పాటు చేసినట్లుగా కనిపిస్తుందని, టౌన్ ప్లానింగ్ అధికారులు వెరిఫై చేయాలన్నారు. నగరంలో డ్రైన్లలో డిసిల్టింగ్ పనులు చేపట్టులకు అంచనాలు సిద్ధం చేయాలన్నారు. నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని, స్వచ్ఛ మచిలీపట్నంగా తీర్చిదిద్దుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి: కాగిత

విశాలాంధ్ర - కృత్తివెన్ను: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావోస్ పర్యటన విజయవంతం కావడంతో రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి పరుగులు పెట్టనున్న దని పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. సోమవారం అయన మండల పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పారిశ్రామిక అభివృద్ధికి అనుకూలమైన వాతావరణం ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రితో పాటు లోకేష్ దావోస్ లో పారిశ్రామికవేత్తలతో విస్తృత స్థాయిలో సమావేశాలు నిర్వహించారన్నారు. గత ప్రభుత్వంలో జగన్ టాక్స్‌లు కట్టలేక రాష్ట్రానికి రావాలంటే భయపడేవారని ఇప్పుడు పరిస్థితి అనుకూలంగా ఉండడంతో రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఉత్సాహం చూపిస్తున్నారు. పరిశ్రమల ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నిరంకుశ పాలనపై యువగళం యుద్ధం ప్రారంభించి రెండు సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. మండల పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసీరావు, కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, పెడన యూత్ కార్యదర్శి వలవల తాతాజీ, కోమాళ్ళపూడి నీటి సంఘం అధ్యక్షులు కూనసాని శ్రీనివాసరావు, నాగిడి చెన్నకేశవరావు, కూనసాని చిన్నా, మోకా రామకృష్ణ, పులగం చిన్నబ్బులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సేవాదళ్‌కు పురస్కారం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా డెమొక్రటిక్ పిఆర్‌టి యు ఏపీ విద్యా సామాజిక సేవా విభాగం ఉపాధ్యాయ సేవాదళ్ ప్రత్యేక సేవా పురస్కారానికి ఎంపికయ్యింది. స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉపాధ్యాయ సేవాదళ్ ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ అచ్చన శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ నుండి ప్రత్యేక సేవా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సేవాదళ్ విభాగంలో దశాబ్ద కాలానికిపైగా సంతృప్తికరంగా పని చేసి, సామాజిక బాధ్యతలకు నిలబడే ఉపాధ్యాయ విద్యా సామాజిక సేవా విభాగాన్ని రూపొందించిన వ్యవస్థాపకులు డెమొక్రటిక్ పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు డా.శ్రీనుకు కృతజ్ఞతలు తెలిపారు. సేవాదళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు, వరద బాధితుల సహాయ కేంద్రాలు, ఉచిత స్టడీ మెటీరియల్, పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, పర్యావరణం మట్టి వినాయక విగ్రహాల పంపిణీ, డా.ఏపీజే అబ్దుల్ కలాం స్మారక యంగ్ సైంటిస్ట్ అవార్డులు వంటి సేవా కార్యక్రమాలను ప్రభుత్వం గుర్తించి అవార్డుని అందజేయడం సంతోషంగా ఉందన్నారు. సేవాదళ్ వ్యవస్థాక అధ్యక్షులు డి.శ్రీను మాట్లా డుతూ విద్యాశాఖలో ఉన్నతాధికారయిన దేవానందరెడ్డి స్ఫూర్తితో 13 ఏళ్ల క్రితం ప్రారంభించిన సేవాదళ్ ఉపా ధ్యాయ సంఘానికి అనుబంధంగా విద్యా సామాజిక సేవా కార్యక్రమాలను. నిర్వహించడానికి ఏర్పాటు చేశామని తెలిపారు. అవార్డు గ్రహీత శ్రీనివాసును ఉమ్మడి కృష్ణాజిల్లా డెమొక్రటిక్ పిఆర్టి నాయకులు పెరు మాళ్ళు, రాంబాబు, ప్రభాకర్, నాగరాజు, సుబ్రహ్మణ్యం, కుమార్‌రాజా, జమలయ్య, జోజయ్య అభినందనలు తెలిపారు.

విశాలాంధ్ర పత్రికలో ప్రతీ వార్త ఓ సందేశమే: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కృత్తివెన్ను: విశాలాంధ్ర పత్రికలో ప్రచురితమయ్యే ప్రతి వార్త ఒక సందేశం కలిగి ఉంటుందని శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. సోమవారం ఆయన కృత్తివెన్నులో 2025 విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75 సంవత్సరాలు నుండి విశాలాంధ్ర పత్రిక నిరంతరాయంగా కొనసాగడం గొప్ప విషయం అన్నారు. ఎప్పుడు ప్రజల పక్షాన్ని వార్తల ప్రచురించడం విశాలాంధ్ర గొప్పతనం అన్నారు. తెలుగు సాహిత్య అభివృద్ధికి విశాలాంధ్ర పత్రిక ఎంతో కృషి చేస్తుందని కొనియాడారు. ప్రజా సమస్యలపై సూటిగా గొంతెత్తి అడగడం విశాలాంధ్ర ప్రతిక ప్రత్యేకత అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఒడుగు తులసీరావు, కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య, పాత్రికేయులు మాగంటి చింతయ్య, పులగం కేశవులు, తిరుమాని పిదంబరం, కన్నా మోహన్, పట్టపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పరిష్కార వేదికకు 77 ఫిర్యాదులు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం)కు 77 ఫిర్యాదులు అందాయి. విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ.రాజశేఖరబాబు ఆదేశాల మేరకు డీసీపీ ఏబీటీఎస్ ఉదయరాణి బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం 77 ఫిర్యాదులను అందుకున్నారు. సంబంధించిన ఫిర్యాదులకు ఆయా స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో ఫోన్ మాట్లాడి చట్టపరమైన పరిధిలో చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

కంటి గాయాలపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-విజయవాడ: చిన్న చిన్న కంటి గాయాల పట్ల నిర్లక్ష్యం వహించరాదని, పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఎల్వీపీఈఐ కన్సల్టెంట్ ఆప్తాల్మాలజిస్ట్ డాక్టర్ సుష్మాంక్ అశోక్ భలేరావ్ తెలిపారు. సోమవారం నగరంలోని డాక్టర్ ఎల్ వి ప్రసాద్ నేత వైద్య విజ్ఞాన సంస్థ కోడి వెంకటాద్రి చౌదరి ప్రాంగణంలో కంటికి తగిలే గాయాలు (ఓక్యులర్ ట్రామా) గురించి నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. చిన్న గీతలు నుండి తీవ్రమైన గాయం వరకు ఓక్యులర్ గాయాలు దృష్టి జీవన నాణ్యతపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయన్నారు. ఇది తీవ్రమైన దృష్టి లోపం కలిగించే అవకాశం ఉందని, అందువల్ల అవగాహనను సృష్టించడానికి రోగులకు అవగాహన కల్పించడానికి ఓక్యులర్ గాయం యొక్క ప్రమాదాన్ని తగ్గించడానికి వ్యూహాలపై కొన్ని నివారణకు సంబంధించిన రోగులకు అవగాహన కల్పించడం చాలా ముఖ్యం అన్నారు.ప్రమాదాలు, క్రీడలు, వినోద సంబంధిత గాయాలు (బాస్కెట్‌బాల్, హాకీ మరియు రాకెట్ క్రీడలు), గృహ ప్రమాదాలు, రసాయన బహిర్గతం (గృహ క్లీనర్‌లు, సౌందర్య సాధనాలు, మొక్కలు) బాణసంచా గాయం ఈ తరహా గాయాలు 30 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న రోగులలో 50 శాతం పైగా సంభవించాయని అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. పిల్లల్లో కూడా ఈ గాయాలు చాలా సాధారణం గా జరుగుతాయి అన్నారు. ఏదైనా సందర్భంలో కంటికి చిన్న గాయం తగిలినా, అశ్రద్ధ వహించకుండా కంటి వైద్యుల్ని సంప్రదించాలన్నారు.

టాటా గ్రూప్ తనైరా మొదటి బ్రాండ్ ప్రచార ఆవిష్కరణ

విశాలాంధ్ర - విజయవాడ లబ్బీపేట : టాటా గ్రూప్ కు చెందిన తనైరా తమ మొట్టమొదటి బ్రాండ్ ప్రచారాన్ని ఆవిష్కరించిందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వాసం, ప్రామాణికత, స్వచ్ఛత, హస్తకళా నైపుణ్యం, వాటి ప్రధాన వాగ్దానాలను బలోపేతం చేయడానికి రూపొందించిన వ్యూహాత్మక కార్యక్రమమన్నారు. ఈ ప్రచారంలో ప్రముఖ నటి మృణాల్ ఠాకూర్‌తో పాటు చీరల పట్ల ఆమెకున్న ప్రగాఢ ప్రేమకు ప్రసిద్ధి చెందిన ఉషా ఉతుప్ ఉన్నారన్నారు. ఈ ప్రచారంపై తన ఆలోచనలను పంచుకున్న గాయని ఉషా ఉతుప్ మాట్లాడుతూ "నాకు, చీరలు నా వస్త్రధారణలో ఒక భాగం మాత్రమే కాదన్నారు. వార్డ్‌రోబ్‌లో శైలి అర్థం రెండింటికీ విలువనిచ్చే మహిళలకు వాటిని అందుబాటులోకి తెస్తూనే, చీరల కలకాలం అందాన్ని జరుపుకునే బ్రాండ్‌తో పాలుపంచుకోవడం నిజంగా ప్రత్యేకమైనదన్నారు. భారతదేశపు నేత సంప్రదాయాల యొక్క అసమానమైన హస్తకళల ద్వారా ప్రత్యేకమైన ఇంకా శాశ్వతమైన డిజైన్‌లకు జీవం పోయడంలో తనైరా యొక్క సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. ఉతుప్ మాట్లాడుతూ , "ఈ భాగస్వామ్యం చీరల పట్ల నా చిరకాల ప్రేమకు సహజమైన పొడిగింపుగా ప్రపంచంతో పంచుకోవడానికి అర్హమైన హస్తకళాకారులకు మద్దతు ఇవ్వాలనే నా అభిరుచిగా భావిస్తున్నాను" అని అన్నారు

విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర - ఘంటసాల: మండల పరిధిలోని శ్రీకాకుళం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గ్రామసర్పంచ్ ముప్పనేని రవి ప్రసాద్ అందించిన రూ10 వేల విలువల గల 20 జతల క్రీడా దుస్తులు ప్రధానోపాధ్యాయిని అమ్మిరెడ్డి అనుపల్లవి, పి.డి బడే వెంకటేశ్వర రావు సమక్షంలో పాఠశాల విద్యార్థి క్రీడకారులకు అందజేశారు. శ్రీకాకుళం సర్పంచ్ ముప్పనేని రవి ప్రసాద్, తెలుగురావుపాలెం సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు, ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్న) , వార్డు సభ్యులు శీలం శ్రీను , పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కోడి కోటేశ్వరమ్మ, వైస్ చైర్మన్ పులగం రాజేంద్ర, పవన్, గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది క్రీడాదుస్తులు పంపిణీ చేసిన సర్పంచ్ ధన్యవాదములు తెలియజేశారు.

గోదాములో సర్ఫ్ చోరీ

విశాలాంధ్ర - విస్సన్నపేట : ఏదో చోరీ చేద్దామని ఒక గోదాములోకి చొరబడగా, అక్కడ వారికి పెద్దమొత్తం నిల్వ చేసిన సర్ఫ్ మాత్రమే కనిపించటంతో దీన్ని చోరీ చేసిన సంఘటన విస్సన్నపేటలో జరిగింది. స్థానిక లక్ష్మీటాకీస్ కూడలి సమీపంలో ఒక వ్యాపారసంస్థ గోదాము ఏర్పాటు చేసుకుంది. దీనిలో పెద్ద మొత్తంలో బట్టలు శుభ్రం చేసే సర్ఫ్ ప్యాకెట్లను నిల్వ చేసి, పలు దుకాణాలకు సరఫరా చేస్తోంది. ఈ క్రమంలో కొందరు ఆగంతకులు గోదాము తాళాలు పగులగొట్టి లోపలికి చొరబడ్డారు. ఈ గోదాములో ఉన్న పెద్దమొత్తం సర్ఫ్ ప్యాకెట్లను వారు ఎత్తుకుపోయినట్లు సదరు వ్యాపారసంస్థ ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే గోదాములోని ఒక బీరువాలో రూ. 2లక్షలకు పైగా నగదు ఉన్నప్పటికీ, ఈ నగదును పట్టించుకోని దొంగలు కేవలం సర్ఫ్ ప్యాకెట్లను మాత్రమే ఎందుకు ఎత్తుకెళ్లారనే విషయమై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

స్కూల్ గేమ్స్‌లో ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టు చారిత్రాత్మక విజయం

- బాలురు విభాగంలో చాంఫియన్‌గా నిలిచిన మణిపూర్

విశాలాంధ్ర - విజయవాడ స్పోర్ట్స్ : 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పాఠశాల విద్యాశాఖ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్,ఎన్టీఆర్ స్కూల్ గేమ్స్ సంయుక్తంగా విజయవాడలోని స్థానిక పటమట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలురు)లో ఈ నెల 24 నుండి జరుగుతున్న ఈ టోర్నమెంట్ లోబాలికల విభాగంలో ఆంధ్రప్రదేశ్, బాలురు విభాగంలో మణిపూర్ జట్లు విజేతగా నిలిచాయి. సోమవారం జరిగిన బాలికల ఫైనల్ పోటీలో ఆంధ్రప్రదేశ్ జట్టు మణిపూర్ నీ 15-13,17-15 పాయింట్స్ తేడాతో గెలిచి చాంపియన్ గా నిలిచింది. టోర్నమెంట్ ఆసాంతం ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టు తనదైన అటాకింగ్, డిఫెన్స్ గేమ్ తో ప్రత్యర్థి జట్లుపై పూర్తి ఆధిక్యం కనబరుస్తూనే ఉంది. ఫైనల్ లో కూడా అదే ఆటతో ప్రత్యర్థినీ ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా రెండు సెట్లు పూర్తి ఆధిక్యం కనబరిచి మ్యాచ్ ను సొంతం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ జట్టులో కావ్య అద్భుత ఆటతీరుతో జట్టు చాంపియన్ గా అవతరించడానికి ముఖ్య భూమిక కనబరిచింది. మూడవ స్థానం బీహార్‌కి దక్కింది. బాలురు విభాగంలో జరిగిన ఫైనల్‌లో మణిపూర్ జట్టు బీహార్ ని 15-2,15-5 పాయింట్స్‌తో గెలిచి చాంపియన్‌గా నిలిచింది. మణిపూర్ జట్టులో బోరిస్ అటాకింగ్,డిఫెన్స్ లో అత్యంత ప్రతిభ కనబరిచారు. మూడవ స్థానం ఢిల్లీ చేజిక్కించుకుంది. అంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవం కార్యక్రమంలో విజయవాడ తూర్పునియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ఆటలలో క్రీడాస్ఫూర్తి ముఖ్యం అని, గెలిచిన జట్లుకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ జాతీయ టోర్నమెంట్‌కు విజయవాడ విచ్చేసిన వివిధ రాష్ట్రాల జట్లుకు ధన్యవాదాలు తెలియచేస్తూ,ఓవరాల్ చాంపియన్‌గా నిలిచిన మణిపూర్ జట్టుకు శుభాకాంక్షలు తెలియచేశారు,రన్నరప్ సాధించిన మణిపూర్ బాలికల టీంకు 10వేలు రూపాయిలు నగదు బహుమతి అందిస్తున్నట్లు తెలియచేశారు. పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మాజీ శాసన సభ్యులు యలమంచిలి రవి విజేత బాలికల ఆంధ్రప్రదేశ్ జట్టుకు 15వేలు రూపాయిలు నగదు బహుమతి ప్రకటిం చారు. ఈ పోటీలను రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి భానుమూర్తి రాజు,సహాయ కార్యదర్శి రాధాకృష్ణ,రాజు,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పరిశీలకులు గౌతమ్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జి.ఎస్తేర్ రాణి, పోటీల కార్యనిర్వహణ కార్యదర్శి రమేష్, స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస రావు,కృష్ణాజిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి రవికాంత పాల్గొన్నారు.

డాక్టర్ శరత్ చంద్రకు 'ఫెలోషిప్ అవార్డు'

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : హైదరాబాద్‌లో ఈ నెల 22వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జరిగిన ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ వార్షిక సమావేశంలో భాగంగా ఇండో గ్లోబల్ సైకియాట్రిక్ ఇనిషియేటీవ్ నిర్వహించిన సదస్సులో ఆంధ్రప్రదేశ్ మానసిక వైద్యుల సంఘం శాఖ కార్యదర్శి డాక్టర్ ఇవటూరి శరత్ చంద్రకు ప్రతిష్టాత్మకమైన 'ఫెలోషిప్ అవార్డు'ను ఐపీఎస్ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీ కాంత్ ప్రదానం చేశారు. మానసిక వైద్య సేవలతో పాటుగా పరిశోధనలు, వినూత్న ప్రణాళికలు ద్వారా మానసిక ఆరోగ్యాన్ని సమాజానికి అందించడంలో విశిష్టమైన సేవలు అందించిన వారికి ప్రపంచ వ్యాప్తంగా మానసిక వైద్యులకు అందించే ఈ పురస్కారం 20 మందిలో డాక్టర్ శరత్ చంద్ర ఆంధ్రప్రదేశ్ శాఖకు అత్యున్నత సేవలందించి మార్గదర్శకంగా నిలిచినందుకు ఈ అరుదైన గౌరవం దక్కింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ కార్యవర్గ సభ్యులు, ఇతర సీనియర్ మానసిక వైద్యులు డాక్టర్ ఇవటూరి శరత్ చంద్రను అభినందించారు.

గెలాక్సీ ఎస్ 25 సిరీస్‌ను విడుదల చేసిన సామ్సంగ్ ఇండియా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్సంగ్, వినియోగదారులు తమ తాజా గెలాక్సీ ఎస్ 25 అల్ట్రా, గెలాక్సీ ఎస్ 25 ప్లస్, గెలాక్సీ ఎస్ 25 స్మార్ట్ ఫోన్లను ముందస్తు ఆర్డర్ చేయవచ్చని ప్రకటించింది, ఇవి సామ్సంగ్ ఇప్పటివరకు సృష్టించిన అత్యంత సహజమైన, సందర్భోచిత మొబైల్ అనుభవాలతో నిజమైన ఏఐ కంపానియన్ గా కొత్త ప్రమాణాన్ని నిర్దేశిస్తాయి. గెలాక్సీ చిప్ సెట్ కోసం మొట్టమొదటిసారిగా అనుకూలీకరించిన స్నాప్ డ్రాగన్ ఆర్ 8 ఎలైట్ మొబైల్ ప్లాట్ఫామ్ గెలాక్సీ ఏఐ కోసం అత్యున్నత ఆన్-డివైస్ ప్రాసెసింగ్ శక్తిని, గెలాక్సీ యొక్క తదుపరి తరం ప్రో విజువల్ ఇంజిన్ తో ఉన్నతమైన కెమెరా పరిధి, నియంత్రణను అందిస్తుంది.

ఐదు లక్షల అమ్మకాల మైలురాయిని దాటిన రాయల్ ఎన్‌ఫీల్డ్ హంటర్ 350

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మిడ్‌సైజ్ మోటార్‌సైకిల్ విభాగంలో ప్రపంచ అగ్రగామిగా కొనసాగుతున్న రాయల్ ఎన్‌ఫీల్డ్, తన కాంపాక్ట్, స్టైలిష్ రోడ్‌స్టర్ హంటర్ 350 ఇప్పుడు ఐదు లక్షల విక్రయాల మైలురాయిని దాటినట్లు ప్రకటించింది. ఆగస్టు 2022లో విడుదలైన హంటర్, ప్రపంచవ్యాప్తంగా ఐదు లక్షల మంది సంతోషకరమైన యజమానులను కలిగి ఉన్న, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మోటార్‌సైకిల్ మోడళ్లలో ఒకటిగా నిలిచింది. పట్టణ అన్వేషకులు, నూతన తరం రైడర్ల కోసం తయారు చేసిన హంటర్ 350, రాయల్ ఎన్‌ఫీల్డ్ డీఎన్‌ఏతో చురుకుదనాన్ని, శైలిని, వినోదాన్ని మిళితం చేస్తుంది. దాని కూల్ స్టైలింగ్, డైనమిక్ పనితీరు, ఆధునిక రెట్రో ఆకర్షణతో, హంటర్ 350 నేటి యువ రైడర్లకు ప్రాధాన్యతనిచ్చే ఎంపిక. పట్టణ రద్దీ ప్రదేశాలలో ఇరుకైన ప్రదేశాలలో ప్రయాణించినా, లేదా నగరంలోని చల్లని పరిసరాల్లో తిరుగుతున్నా, లేదా బహిరంగ రోడ్ల మార్గంలో ప్రయాణించినా, యువ రైడర్లు దాని వేగవంతమైన చురుకుదనం, నమ్మకమైన యుక్తి కోసం హంటర్ 350ని ఎంచుకుంటున్నారు.

ఎరటి కోళ్ల పెంపకంపై నైపుణ్యత శిక్షణ

విశాలాంధ్ర - ఘంటసాల: ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఉన్న కృషి విజ్ఞాన కేంద్రంలో మహిళా రైతులకు పెరటి కోళ్ల పెంపకంపై నైపుణ్యత శిక్షణా సోమవారం కెవికె సమన్వయ కర్త డా. డి. సుధారాణి అధ్యక్షతన నిర్వహించారు. మహిళా రైతులకు ఇంటి పెరట్లో ఖాళీ స్థలాల్లో కొంచెంగా పెరటి కోళ్ల పెంపకం చేపట్టడం వలన తమ ఇంటికి కావాల్సిన అవసరతలు (గుడ్లు) కొంత మేరకు తీర్చుకుని ఆదాయంను. పొంద వచ్చన్నారు. డా. పద్మావతి, డా బి. నవీన్, డా. మంజు వాణి, డా కే. రేవతి, డా. లహరి, డా. వెంకట లక్ష్మీ, జి.కృష్ణ వేణి మహిళా రైతులు పాల్గొన్నారు.

వీధి కుక్కల దాడిలో 10 గొర్రెలు మృతి

విశాలాంధ్ర - కంచికచర్ల : కంచికచర్ల మండలం మొగులూరు గ్రామంలో వీధి కుక్కలు గొర్రెల మందపై దాడి చేయటంతో 10 గొర్రెలు మృత్యువాత పడగా మరో ఐదు గొర్రెలు తీవ్ర గాయాలయ్యాయని బాధితుడు తెలిపాడు. గ్రామానికి చెందిన ఆవుల నరసింహారావు గురునాథం తండ్రి గురునాథం అనే రైతుకు చెందిన గొర్రెలను ఒక్కసారిగా వీధి కుక్కలు గొర్రెల మంద పై పడి కరవడంతో ఈ ఘోరంగా జరిగినట్లు అతను తెలియజేశాడు. వీటి ఖరీదు సుమారు రెండు లక్షల ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరుకుంటున్నాడు. సామాన్య రైతు కుటుంబానికి చెందిన నరసింహారావు తన జీవనాధారమైన గొర్రెల మృతి చెందడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ 3వ ఎడిషన్ ప్రారంభం

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్) : 'లివింగ్ ఇట్ లార్జ్' యొక్క స్ఫూర్తిని సంబరం చేస్తూ, సీగ్రామ్ రాయల్ స్టాగ్ హైదరాబాద్ బౌల్డర్ హిల్స్ లో జనవరి 25న గొప్ప ప్రదర్శనతో రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ మూడవ ఎడిషన్ యొక్క ఎంతగానో ఊహించిన ప్రారంభాన్ని సూచించింది. ఇంతకు ముందు ఎడిషన్స్ యొక్క విజయాలు ఆధారంగా రూపొందించబడిన ఈ ఏడాది ఫెస్టివల్ ఉత్తమమైన మ్యూజిక్, గేమింగ్ వినోదాన్ని ఒక చోటకు తీసుకురా వడం ద్వారా మరింతగా ఆధిక్యతను సంపాదించింది. భారతదేశపు అత్యంత విజయవంతులైన కళాకారుల ద్వారా పెర్ఫార్మెన్స్ లను అనుభవించడానికి వేలాది ఔత్సాహికులు ఒక చోట చేరడంతో ఈ సాయంత్రం అనూహ్యమైన ప్రతి స్పందనను పొందింది. ఈ కార్యక్రమం ఉత్సాహవంతమైన మ్యూజిక్, ఉల్లా సవంతమైన పెర్ఫార్మెన్స్ లు, సాటిలేని ఉత్సాహం యొక్క గుర్తుండిపోయే నైట్‌ను అందచేసింది.

మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్‌కు సత్కారం

విశాలాంధ్ర - వినుకొండ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్‌ను ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సోమవారం ఘనంగా సత్కరించారు. బాధ్యతలు తీసుకున్న దగ్గరనుంచి నిబద్ధతతో చేస్తున్న కృషికి సముచిత గౌరవం లభించిందని అభినందించారు. పల్నాడు జిల్లాలో ఉత్తమ మున్సిపల్ కమిషనర్‌గా సుభాష్ చంద్రబోస్‌ను ఎంపిక చేసి పురస్కారంతో సత్కరించింది ప్రభుత్వం. సోమవారం వినుకొండలోని చీఫ్ విప్ జీవీ కార్యాలయంలో జీవిని కమిషనర్ సుభాష్ చంద్రబోస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలోనే శాలువా కప్పి సన్మానించారు. సుభాష్ చంద్రబోస్ పురపాలక సంఘాన్ని పారిశుద్ధ్యం, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు వివిధ పన్ను వసూళ్లలోనూ పల్నాడు జిల్లాలో వినుకొండ మున్సిపాలిటీని అగ్రస్థానంలో నిలిపారని కొనియాడారు. గడిచిన ఏడు నెలలుగా తాము తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పట్టణ పరిధిలో సమర్థంగా ముందుకు తీసుకుని వెళ్తున్నారని, ప్రజా సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటున్నారన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం : జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ పనిచేస్తుందని హామీ ఇచ్చారు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. జర్నలిస్టులు యూనియన్‌కు అండగా మేముంటామని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తెలిపారు. పట్టణంలోని గంగినేని కళ్యాణ మండపంలో సోమవారం వర్కింగ్ జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళన సమావేశం వినుకొండ జర్నలిస్టుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పారెళ్ల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. పట్టణంలో జర్నలిస్టుల సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీని అభినందించి దుశ్శాలువలతో సత్కరించారు.

శ్రీకంఠ ఉమాకాంత్‌కు అభినందన సభ

విశాలాంధ్ర - తెనాలి : తెనాలి సహాయ మలేరియా అధికారి కార్యాలయ పరిధిలోని ఉమ్మడి గుంటూరు జిల్లా నుండి ఉత్తమ సేవా పురస్కారానికి తెనాలి పట్టణ సబ్‌యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ ఎన్నికయ్యారు. బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటరమణ శ్రీకంఠ ఉమాకాంత్‌కు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా తెనాలిలో సహాయ మలేరియా అధికారి కార్యాలయంలో సోమవారం అభినందన సభ నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం మాట్లాడుతూ ఉమాకాంత్ అందించిన సేవలను కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి ఉత్తమ సేవా పురస్కారం అందించడం అభినందనీయమని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి, సబ్ యూనిట్ అధికారి వంగల పున్నారెడ్డి, అందెబాలచంద్రమౌళి, శివగణేష్, సీనియర్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ గుద్దంటి రవికుమార్, ఆరోగ్య సిబ్బంది దీపాల శ్రీనివాసరావు, మల్లేశ్వరరావు, శివప్రసాద్, దాసరి శివనాగమల్లేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్స్ తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.

సమష్టిగానే దీర్ఘకాలిక లక్ష్యాలు సాధించగలం

- వినుకొండ ఎంపీడీవో కార్యాలయంలో చీఫ్ విప్ జీవీ ప్రజా దర్బార్

విశాలాంధ్ర - వినుకొండ : ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమష్టిగా కలిసి పనిచేసినప్పుడే దీర్ఘకాలిక లక్ష్యాలు సాధించగలుగుతామని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. అందుకోసం ప్రజాదర్బార్ వంటి కార్యక్రమాలు సరైన వేదికలుగా నిలుస్తాయని, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి అవకాశం ఇస్తాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో లోకేష్, వారిద్దరి స్ఫూర్తితో తాను వినుకొండలో ప్రజాదర్బార్‌ను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. వినుకొండ ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సోమవారం ప్రజా దర్బార్‌లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. అర్జీదారుల సమస్యలు వింటూ వినతులు స్వీకరించి భరోసా కల్పించారు. ప్రజా దర్బార్‌కు వివిధ సమస్యలపై 122 అర్జీలు వచ్చాయి. అవన్నీ ఓపికగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన జీవీ అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని, అర్జీలు తిరిగి రాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఇదే సందర్భంగా ఓటర్ల జాబితా నిర్వహణలో మెరుగైన పనితీరు కనబరిచి ఉత్తమ అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి పురస్కారం అందుకున్న వినుకొండ తహసీల్దార్ సురేష్ నాయక్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ఎప్పుడు ఫోన్ చేసి ఒక్క మాట చెప్పిన మరిచిపోకుండా, పక్కన పెట్ట కుండా పూర్తి చేస్తారన్నారు. అలా బాధ్యతగా పనిచేసే వారిని ప్రోత్సహిస్తున్నట్లే బాధ్యతారహితంగా వ్యవహరించిన వారిపట్ల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులున్నది ప్రజాసమస్యలు పరిష్కరించడానికే అని గుర్తుంచుకోవాలన్నారు. ప్రజలు, నాయకుల్ని పదిసార్లు తిప్పించుకోవద్దని, అర్హత ఉన్నవారికి పింఛన్లు, ఇళ్లు, ప్రజలకోసం అధికారులు నిలబడి పని చేయాలని సూచించారు. పేదలు, ఎస్సీ, ఎస్టీ బలహీన వర్గాల వారిని చిన్నచూపు చూస్తే మాత్రం మూల్యం చెల్లించుకుంటారన్నారు. కూటమి నాయకులు సమస్యలు తీసుకుని వస్తే స్పందించాలి, పనులు చేయాలన్నారు. లంచాల కోసం ఎవర్ని ఇబ్బంది పెట్టవద్దని, తనవద్దకు అలాంటి ఫిర్యాదులు వస్తే చర్యలు చాలా తీవ్రంగా ఉంటాయన్నారు. ప్రజాదర్బార్‌లో వచ్చే ప్రతి దరఖాస్తుని అధికారులు పరిష్కరించారా లేదా అన్నది పరిశీలన చేస్తామని గుర్తుంచుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, వైద్యారోగ్య సిబ్బంది, సచివాలయాల సిబ్బంది సహా అన్ని శాఖల అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అంకితభావంతో పనిచేయాలన్నారు. అందరు కలిసి పని చేస్తేనే సీఎం చంద్రబాబు ఆశిస్తున్న సుపరిపాలనను ప్రజలకు చేరువ చేయగలుతామని తెలిపారు.

ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా ప్రభుత్వన్యాయవాదులు పనిచేయాలి

- ఏజీపీ, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడికి జీవీ అభినందనలు

విశాలాంధ్ర - వినుకొండ : అభివృద్ధి, అధికారిక కార్యకలాపాలకు న్యాయపరమైన అడ్డంకులు తలెత్తకుండా, ఎదురైన సమస్యల్ని పరిష్కరించడంలో ప్రభుత్వ న్యాయవాదులు కీలకపాత్ర పోషించాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వారు ఆ బాధ్యతను ఎంత సమర్థంగా నిర్వహిస్తే అంతవేగంగా ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరడానికి వీలు కలుగుతుందని అన్నారు. దీన్ని కేవలం ఒక ఉద్యోగంగా కాకుండా బాధ్యతగా తీసుకుంటే పరోక్షంగా ప్రజలకు ఎంతో సేవ చేసిన వారు అవుతారని సూచించారు. వినుకొండ జూనియర్ సివిల్ కోర్టులో అదనపు ప్రభుత్వ న్యాయవాది(ఏజీపీ)గా నియమితులైన ముప్పాళ్ల జ్ఞానేశ్వరరావు, వినుకొండ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడిగా నియమితులైన నక్కా రమణారావు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులును సోమవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జ్ఞానేశ్వరరావు, రమణారావును శాలువాలతో సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారిద్దరు జీవీ ఆంజనేయులుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గుండె జబ్బుల పై అవగాహన ఉండాలి

ఆరోగ్య సభలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ విజయలక్ష్మి

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : గుండె జబ్బుల పట్ల అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ నూతక్కి విజయలక్ష్మి సూచించారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'గుండె జబ్బులకు సంబంధించిన సమస్యలపై ఆరోగ్య సభ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ మన శరీరంలో అన్ని అవయవాల్లో కెల్లా గుండె ముఖ్యమైందని, ఇది శరీరంలో అన్ని అవయవాలకు మంచి రక్తాన్ని సరఫరా చేస్తూ వాటి పని తీరు బాగుండేలా పని చేస్తుందన్నారు. గుండెకు రక్త సరఫరా చేసేందుకు ముఖ్యంగా మూడు రక్తనాళాలు ఉంటాయని, మనం తీసుకునే ఆహారంలో కొవ్వు శాతం ఎక్కువగా ఉన్నప్పుడు ఈ రక్తనాళాల్లో బ్లాక్స్ ఏర్పడతాయని, ఈ కారణంగా గుండెకు రక్త సరఫరా అవ్వక గుండెపోటు సంభవిస్తుందని తెలిపారు. వెనకటి రోజుల్లో ఆహార పదార్థాల సంఖ్య తక్కువ, చేసే శ్రమ ఎక్కువగా ఉన్నందున గుండె జబ్బులు రావటం అనేది చాలా అరుదుగా ఉండేదని తెలిపారు. నేటి ఆధునిక జీవనశైలిలో అనేక రకాల ఆహార పదార్థాలు, జంక్ ఫుడ్స్ తీసుకోవడవ వలన జబ్బుల బారిన పడే వారి సంఖ్య బాగా పెరిగిందన్నారు. ఈ సభకు టీవీ సాయిరాం కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా, కవయిత్రి, అవగాహన సభ్యురాలు పింగళి భాగ్యలక్ష్మి, విశ్రాంత ఆంధ్రా బ్యాంక్ మేనేజర్ ఫణీంద్ర పాల్గొన్నారు.

మేడా శ్రీనివాస్‌కు 'సేవారత్న అవార్డు'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విజయవాడ కౌత కళాక్షేత్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్‌కు 'సేవారత్న అవార్డు' ఇండియన్ యాక్ట్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ అందజేసింది. మూడు దశాబ్దాల నుంచి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ..బాధితులకు అండగా ఉంటున్న మేడా శ్రీనివాస్‌కు ఈ అవార్డు లభించడం పట్ల పార్టీ సెక్యులర్స్, పార్టీ శ్రేణులు, సన్నిహితులు మేడా శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు. మేడా శ్రీనివాస్‌కు ఇలాంటి మరెన్నో ఉన్నతమైన అవార్డులు లభిస్తాయని, మేడా వంటి నేతకు చట్టసభల్లో ప్రాతినిధ్యం లభించిన నాడు ప్రజాస్వామ్యం గౌరవించబడుతుందని, మెరుగైన మానవ హక్కులకు భద్రత చేకూరుతుందని, అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మేడా వంటి నేతలను ఆంధ్రులు ప్రోత్సహించాలని, నవ సమాజం, సమ సమాజ స్థాపన మేడాతోనే సాధ్యమని, ఆయన ఆశయ సాధ నలను ఉవ్వెత్తున ప్రోత్సహించే రోజులు ముందు ముందు ఉన్నాయన్నారు. మరో స్వాతంత్ర్య పోరాట ఫలాలు నేటితరం, భావితరాలు పొందటం మేడా వంటి నేత తోనే సాధ్యమని, మేడా సిద్ధాంతాలు యువత హృదయాల్లో బలంగా నాటుకుం టున్నాయని పలువురు పేర్కొన్నారు. మేడా గొప్ప దేశభక్తుడని చెప్పటంలో ఏమా త్రం సందేహం లేదని పెండ్యాల కామరాజు, సిమ్మా దుర్గారావు తెలియజేశారు.